తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :32 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం జులై 27, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## అత్యంత విశ్వసనీయ
# నేతగా మోడీ

### - గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్



**న్యూఢిల్లీ,జులై 26(తెలుగు వెలుగు):** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వ హించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా మిగతా2లో...

## టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

### - తండ్రీ, కూతుళ్ల దుర్మరణం



**రంగారెడ్డి,26(తెలుగు వెలుగు):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మిగతా2లో...





### తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి

# కీలక భూమిక

**సిద్ధాంత రాజకీయులు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తాన్నాయ్**

**తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక**

**సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్**

**జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సీఎం రేవంత్**

**హైదరాబాద్,జులై 26(తెలుగు వెలుగు):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని మిగతాది 2లో...

## రేవంత్ కట్టుబానిసలుగా
# పోలీసులు



**వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా**

**మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం**

**బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,జులై 26(తెలుగు వెలుగు):**తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని మిగతా2లో...

### ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా
# హైదరాబాద్




**- నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ది గ్రాండ్ మాస్టర్ 2025 - హైదరాబాద్ ఎడిషన్’ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు**


**హైదరాబాద్,జులై 26(తెలుగు వెలుగు):** ప్ర పంచ యవనికపై తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైద రాబాద్ ‘ఎ మ ర్జింగ్ లీగల్ టెక్ హబ్’గా మారు తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నోవాటెల్ హెచ్ఐ సీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ‘ది గ్రాండ్ మాస్టర్ 2025 – హైదరాబాద్ ఎడిషన్’ ము గింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే.. ‘ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజ కీయాల్లోకి వచ్చాను. అప్పటికీ, ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో అనేక మార్పులొచ్చాయి. ముఖ్యంగా టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరిగింది. ఏఐ ఆధారిత న్యాయ పరిశోధన, వర్చువల్ మిగతా2లో...

## గోవా గవర్నర్‌గా
# అశోక్ గజపతి ప్రమాణం

**• హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు**



**పనాజి,26(తెలుగు వెలుగు):** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు– పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట మిగతా2లో...




## భారీ వర్షాలతో పొంగుతున్న
# వాగులు, వంకలు

## బనకచర్ల పేరుతో
# చంద్రబాబు కుట్రలు







## కార్గిల్ యుద్ధవీరుల
# సంస్మరణ

**■ నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని**

**న్యూఢిల్లీ,జులై 26(తెలుగు వెలుగు):** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు– త్రివిధ దళాధిపతులు మిగతా2లో...

## డీకె శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య
# తీవ్ర విభేదాలు

**● ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ ● ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక

(మొదటి పేజీ తరువాయి)

సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్‌ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమొక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. స్థానాల్లో అర్జెంటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

(మొదటి పేజీ తరువాయి)

తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాథేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

# కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

(మొదటి పేజీ తరువాయి)

కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు.మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు-దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యాని ంచారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు.1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు- ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియచేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

# ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)


కోర్టు రూమ్‌లు, రియల్ టైమ్ కేసు ట్రాకింగ్, ఈ-ఫైలింగ్ లాంటివి అందు బాటు లోకొచ్చాయని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, సమా నత్వాన్ని అందించే వాస్తు శిల్పులు, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులని కొనియాడారు. 'ఇప్పుడు న్యా య వాదులు అంటే కేవలం న్యాయ నిపుణులు మాత్రమే కాదు. బిజి నెస్ ఎనేబులర్లు, కాంప్లియెన్స్ నావిగేటర్లు, టెక్ ఇంటిగ్రేటెడ్ అడ్వైజర్లు.అడ్మినిస్ట్రేషన్ పరంగా న్యాయపర మైన కార్యకలాపాల కోసం 63 శా తం పెద్ద భారతీయ కంపెనీలు ఏఐ, ఆటోమేషన్ పైనే ఆధా రప డుతు న్నాయని నాస్కామ్ లీగల్ టెక్ రి పోర్ట్ - 2025 స్పష్టం చే స్తోంది. హై దరాబాద్ లో 120కి పైగా స్టార్టప్ కంపెనీలు ఈ-డిస్కవ రీ, డిస్ప్యూట్ అనలిటిక్, వర్చువల్ ఐపీఆర్ ప్లాట్ ఫామ్స్ తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్నాయన్నారు. 5 కోట్లకు పైగా పెండింగ్ కేసులు దేశంలోని వివిధ న్యాయస్థా నాల్లో 5.15 కోట్లకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గతేదాది డి సెంబర్ లో కేంద్రం ప్రకటించింది. వీ టిలో కేవలం జిల్లా న్యాయస్థానా ల్లోనే 4.56 కోట్ల కేసులు అపరిష్కృ తంగా ఉన్నాయి. తెలంగాణ లోనూ 10 లక్షలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చే స్తున్నాయి. ఆలస్యమైన న్యాయం నిరాకరించబడిన న్యా యంతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు... 'న్యాయవాద వృత్తిని కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు. సమాజం పట్ల ఒక బా ధ్యతగా భావించాలి. చట్టాన్ని తెలుసుకో వడమే కాదు, మార్పులకు అను గుణంగా సంక్లిష్ట సమస్యలను పరి ష్కరించే నేర్పును అలవ ర్చుకోవాలి. నిజమైన క్లయింట్ కేవలం మి మ్మల్ని నియమించు కు న్న వ్యక్తి లేదా సంస్థ మాత్రమే కాదు. మీపై ఆధారపడిన వ్యవస్థ అ ని కూడా గుర్తించాలి.రాజ్యాంగ పీఠిక ప్రకారం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అం దరికీ అందించేందుకు కృషి చేయాలి. ఎల్లప్పుడూ న్యా యం పక్షానే ఉండాలని యువ న్యాయవాదులకు సూచించారు.కార్యక్రమంలో లెక్స్ విట్ నెస్ ప్రతి నిధులు అభిజిత్, శ్రీనివాస్, పలు కంపెనీల లీ గల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

**హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత**

**పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం**

**కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం**



**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

**కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు**

**నికరజలాలే లేనప్పడే మిగులు జలాలు ఎక్కడివి**

**చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం**

**కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం**

**బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు**



**హైదరాబాద్,జులై 26(తెలుగు వెలుగు):** సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి- బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు దిల్లీకి పంపిస్తు న్నారని మండి పడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్త వాలు చెప్పా ల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

# డిఎ శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

- **ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ**
- **ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**న్యూఢిల్లీ,జులై 26(తెలుగు వెలుగు):** 'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. . అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోం ది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే



పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు- పార్టీ వర్గాలు పేర్కొంటు-న్నాయి. రాష్ట్రంలో సీఎం మార్పు వార్తల వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 27 జులై 2025





ఈ మద్యే నల్లవల్లి గ్రామానికి చెందిన పెద్దంగాల పోచయ్య చనిపోవడం జరిగింది . ఈ యొక్క విషయాన్ని తెలుసుకున్న నల్లవల్లి మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి 6 వేల రూపాయలు మరియు CGR ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 5 వేల రూపాయలు ఈ మొత్తం 11 వేల రూపాయలు అతని భార్య రాములమ్మ , కుమారుడు నవీన్ కి అందించటం జరిగింది .మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్ , గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దంగాల మహేష్ , సత్యనారాయణ , ఎర్రోల పోచ య్య , ఎర్రోల కొమురయ్య , దానోళ్ళ శివరాములు , ఎర్రోల రాజు, కావాలి సాయి పెద్దంగాల యాదగిరి పాల్గొన్నారు .

## నాగదేవతతృతీయ వార్షికోత్సవ ఆహ్వానము శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో



**సదాశివపేట జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** శ్రీ నాగులకట్ట మందిరముపాతకేరి, శనివారము తేది 26-07-2025 రోజునశ్రీ శేషరాజ (నాగ) 3వ వార్షికోత్సవముబ్ర?శ్రీ మాడుగుల సర్వోత్తమ శర్మ గారి ఆధ్వర్యములో నిర్వహించ బడును.తేది 26-07-2025 రోజున కార్యక్రమాలు ఉదయం 8-30 నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యహవాచనము, అభిషేకము, తీర్థప్రసాదము మరియు అన్నదాన కార్యక్రమము కావునభక్తులందరుసకాలములో విచ్చేసి తన, మన, ధనములతో సహకరించి నాగదేవతను దర్శించుకొని మరియు స్వామి వారి అనుగ్రహాన్ని పొందగలరని ప్రార్ధన.అందరూ ఆహ్వానితులేశ్రీ నాగులకట్ట భక్త బృందము పాతకేరి, సదాశివపేట.శ్రీమతి వోదెల రాజేశ్వరి 11వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ శ్రీ వోదెల మాణిక్ రావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

## క్షయ వ్యాధిపై అనపర్తిలో అవగాహన సదస్సు



**తెలుగు-వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**అనపర్తి సచివాలయం 4 లో వైద్యాధికారి ఇషా జ్యోతి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇషా జ్యోతి మాట్లాడుతూ క్షయ వ్యాధిపై సామాజిక అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.టీబీ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు జ్వరం,ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.ఈ లక్షణాలు ఉన్న మీ చుట్టుపక్కల గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకొచ్చి తగు ఎక్స్ రే, రక్త పరీక్షలు చేయించుకోవాలని వ్యాధి నిర్ధారణ తర్వాత పేషెంట్ కి ఆరు నెలల ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని అలాగే రోగి పోషణ నిమిత్తం నెలకు రూ వేయి చొప్పున ప్రభుత్వం అతని అకౌంట్లో వేస్తుందని వైద్యాధికారి ఇషాజ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎ సిహెచ్ ఎస్ సిహెచ్ వి లక్ష్మి సిహెచ్ఓ బి నిర్మల కే.మణి జే నీలిమ వి రాజకుమారి టి అనురాధ టీబీ సూపర్వైజర్ మహేష్ బాబు,డిఇఓ ఆర్ దుర్గా దేవి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో ఏపీఎస్పీ 8త్ బేటాలియన్ చిత్తూరు సీఐ మృతి

**మదనపల్లె జులై 26:-** మదనపల్లెలో ఏపీఎస్పీ 8త్ బెటాలియన్ చిత్తూరు సిఐ మృతి చెందారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె రెడ్డీస్ కాలనీకి చెందిన కృష్ణా నాయక్(59) చిత్తూరు ఏపీఎస్పి 8త్ బేటాలియన్ సీఐ గా పనిచేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం సెలవులో మదనపల్లెకు వచ్చాడు. శనివారం ఉదయం బాత్రూంలో కుప్పకూలీ ఉండగా, గమనించిన కుటుంబీకులు వెంటనే స్థానిక జిల్లా అస్పత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మార్గమధ్యంలోనే సీఐ మృతి చెందాడని చెప్పారు.





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, బడుగు, బలహీన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం శాసన సభ్యులుగా, చట్టసభలలో సుదీర్ఘ పోరాటం చేసిన దార్శనికులు సిలారపు రాజనర్సింహ గారి వర్ధంతి సందర్భంగా వారి మనుమరాలు శ్రీ త్రిష రాజనర్సింహా గారు సంగారెడ్డి లోని వారి నివాసం లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజనర్సింహ గారు అందించిన సేవభావాన్ని, రాజకీయ విలువలను, ఆశయాలను, అందోల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం చేసిన కృషిని త్రిష రాజనర్సింహా గారు స్మరించుకున్నారు. అందోల్ నియోజక వర్గం నుండి 1967, 1972, 1978 శాసన సభ్యులు గా హ్యాట్రిక్ సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కీ సుదీర్ఘ కాలం పాటు సేవలను అందించి చిరస్థాయిగా నిలిచారని యువ నాయకురాలు త్రిష రాజనర్సింహా గారు కొనియాడారు.

## సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో అధ్వానంగా మారిన రోడ్లు






భారతీయ జనతా పార్టీ పటాన్చెరు మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు పాల్గొన్నారు పటాన్చెరు రింగ్ రోడ్ నుండి దౌల్తాబాద్ వరకు జిన్నారం మండలం నుండి గుమ్మడి వరకు ఇంద్రేశం నుండి వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బందిక రంగా మారిన ఇంద్రేశం రోడ్లు స్థానిక ఎమ్మెల్యే గారు గత 12 సంవత్సరాల నుంచి అధికారంలో ఉండి కూడా ఈ ముఖ్యమైన రహదారిని నిర్మించలేకపోతున్నారు ఎందుకింత అద్వానమైన రోడ్లు? ఎన్నిసార్లు వేసిన పాడవడానికి ముఖ్య కారణం క్రషర్ల నుంచి వచ్చే భారీ వాహనాలు ఈ రోడ్లను పాడు చేస్తా ఉన్నాయ్ ఇటు ఆటోవాలా కూడా రోజు రిపేర్లకే వచ్చిన డబ్బులు సరిపోతున్నాయి వాళ్ళ జీవనం ఇలా కొనసాగుతుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఈ రోడ్డును మరమ్మతు చేయకుండా ఇలాగే వదులుతే ఆఖరికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇల్లును ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది అట్లా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రతాపరెడ్డి పటాన్చెరు మండల అధ్యక్షులు కావలి వీరేశం జగన్ రెడ్డి పాల్గొన్నారు.

## పాశికంటి మల్లేశం సేవలు మరువలేనివి.

- పేటలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ
- పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం.






**సదాశివపేట జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి** పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో పాశికంటి మల్లేశం సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. సదాశివపేట పద్మశాలి పట్టణ అధ్యక్షులు విశ్వనాథం సభ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మునిపల్లె విశ్వనాథంమాట్లాడుతూ పాసి కట్టి మల్లేశం పద్మశాలి సంఘానికి అనేక సేవలు అందించారు. ఆయన ఆధ్వర్యంలో భవన నిర్మాణం కూడా జరిగింది. పద్మశాలిలు అన్ని రంగాలలో ముందుండాలని పోరాడే వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అధ్యక్షులు గుండు సత్యనారాయణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు గండమల్లి రాజు, మునిపల్లి రామకృష్ణ, హరికృష్ణ, చిలవరి వెంకటేశం, సుప్పాల శ్రీనివాస్, విజయ్ కుమార్, సంజు కుమార్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ కాపీ అందించినా మున్సిపల్ కమిషనర్ జే. ఉమా

**సదాశివపేట జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి** పురపాలక పరిధిలోని 9వ వార్డు ( పి పిఎస్ఎన్ఎల్.కాలనీ)లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, చేపట్టిన కార్యక్రమానికివర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి, టీజీఐఐసిచైర్మన్ నిర్మల రెడ్డి ప్రతిష్టాకంగా ప్రారంభించినఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగాఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ కాపీ అందించి, ఇళ్లనిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నమున్సిపల్ కమిషనర్ శ్రీమతి జే. ఉమా మేడం,డీ శ్రీ మాధవ రెడ్డి , మాజీ పురపాలక చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ , హౌసింగ్ ఏ రేష్మ,9 వార్డ్ అధికారి స్వామి, వార్డు ఇంచార్జ్ మఠంవీరన్న , మాజీ కౌన్సిలర్లు శంకర్ గౌడ్, గుండు రవి, వార్డ్ ఆఫీసర్స్ నీరజ్ కుమార్,సందీప్,ప్రముఖులుయాదవరెడ్డి,పత్తిసీను, తదితరులు పాల్గొన్నారు



## మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ కార్యక్రమం





మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 5 వ బ్లాక్లో ఉన్న మని కేబుల్ వద్ద గర్బజ్ పాయింట్ వద్ద రోజురోజుకు చెత్త పెరుగుతుంది అని,దాని వల్ల దుర్వాసన వచ్చి చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఈరోజు ఉదయం 06:00 గంటలకు మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ అనే బస్తీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసి ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ కేశవులు,రాంకీ ఇంచార్జ్ విజయభాస్కర్ రెడ్డి,జిహెచ్ఎంసి శానిటేషన్ జవాన్ పవన్,ఎస్ఆర్పి మల్లికార్జున్,రాంకీ విభాగ అధికారులు,సిబ్బంది తో కలిసి ఇబ్బంది ఉన్న ప్రదేశంలో పర్యటించి,వెంటనే గార్బేజ్ పాయింట్ తొలగించి చెత్త వెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవాలి అని,ఎవ్వరైనా అతిక్రమిస్తే కఠిన చర్య తప్పదని హెచ్చరించిన కార్పొరేటర్ గారు.అలాగే బస్తీ లో ఇంకా ఎం అయినా సమస్యలు ఉన్నాయి బస్తీ లో తిరిగి తెలుసుకున్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు తెలిపారు.వారితో నాగరాజు,ఎర్ర దశరథ్,రామకృష్ణ,చంద్రకళ,శోభ,సాగర్,అనిల్,బస్తీ వాసులు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సంఘీభావం తెలిపిన శేరిలింగంపలి టిఆర్ఎస్ నేతలు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈరోజు అనగా శనివారం కొండాపూర్ లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలోని బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి చేనుకున్నారు. అనంతరం ఆయనకు తాము సంఘీభావం తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయం అన్నారు. అనవసరంగా ఉద్రిక్త వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయరాదని ఆయన సూచించారు. రాజకీయంగా చేసే విమర్శలకు పత్రికాముఖంగా ఖండించాలి తమ వైఖరిని చెప్పాలని కానీ ఇలా ఉద్రిక్తతలు సృష్టించేలా దాడులు చేసేలా ప్రేరేపించడం అన్యాయమన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులామంతా సమిష్టిగా పోరాటం చేస్తూ పార్టీకి పూర్వం వైభవం తీసుకొస్తామన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్‌లో జరిగిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్‌ల అవగాహన సదస్సును జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు....

- సంగారెడ్డి జిల్లా సంఘం అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్...



**సదాశివపేట జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఈనెల 24న ఉమ్మడి మెదక్ జిల్లా లఫోటో వీడియో గ్రాఫర్స్ ల అవగాహన సదస్సు మెదక్లో నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాల సంగారెడ్డి. సిద్దిపేట. మెదక్ పట్టణ మరియు మండల ఫోటో వీడియో సంఘాల పిఎస్టీలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునాకృతజ్ఞతాభివందనాల ను సంగారెడ్డి జిల్లా సంఘ అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్. జిల్లాగౌరవ అధ్యక్షులు బిట్ల రాజు శనివారం నాడు సదాశివపేట పట్టణంలోని తుల్జా భవాని స్టూడియోలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ఉమ్మడి జిల్లాల సంగంపి ఎస్ టి లకు. మండల పిఎస్టిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని వీడియో గ్రాఫర్ల సంఘం కార్యవర్గాలు ఆగస్టు 19 నిర్వహించే ఫోటోగ్రఫీ డే సందర్భంగా రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో. మండలాలలో తమ వంతు విధిగా ఫోటోగ్రఫీ జెండా ఆవిష్కరించాలని. త్వరలోనే ఫోటోగ్రఫీ జండాలను పంపియడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు కుటుంబాభరోసా చెయ్యని వారికి మరో అవకాశం కల్పించి 19వ తేదీన కుటుంబ భరోసా సభ్యత్వం చేసుకోవాలన్నారు. పది రూపాయలు లేదా వంద రూపాయల సభ్యత్వం కల్పించడం జరుగుతుందని మరియు జిల్లా సభ్యత్వం కోసం100 మాత్రమే అనంతరం తమ వంతు విధిగా3 వేల రూపాయల శాశ్వత సభ్యత్వ రుసుము ఆగస్టు 19 వరకు అవకాశం కల్పించడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు నాగుల విజయకుమార్. జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్. సభ్యులు మల్లేశం పాల్గొన్నారు

ఆదివారం,
27 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఫోటో,వీడియో అసోసియేషన్ నూతన కార్యవర్గం




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**అనపర్తి ఫోటో అండ్ వీడియో రిలేటడ్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గౌరవ అధ్యక్షులు ఎన్. గోపి కృష్ణారెడ్డి అధ్యక్షతన అనపర్తి రజక కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా యం.నాగేశ్వరరావు (సంతోష్ స్టూడియో), కార్యదర్శి వి సుబ్రహ్మణ్యం రాజు (భానూ వీడియో), ఉపాధ్యక్షులు డి. గంగాధర్ (శ్రీరస్తు స్టూడియో), సంయుక్త కార్యదర్శి నాగు,(కెవిఆర్ స్టూడియో), కోశాధికారి బి. రవికుమార్, (రవి ఫోటోగ్రఫీ), సంయుక్త కోశాధికారి ఎన్. సత్యానందం (సత్య స్టూడియో), సహాయ కార్యదర్శులు ఎస్. పూర్ణచంద్రారెడ్డి (వెంకీ స్టూడియో)ఎం సత్తి బాబు (శ్యామ్ స్టూడియో) కె.శ్యామ్ (సత్య దుర్గ స్టూడియో), వి. రమేష్ (పిజి డిజిటల్స్ ),వి.అయ్యప్ప (అయ్యప్ప గిఫ్ట్స్) మణి నియమితులయ్యారు.నూతన కార్యవర్గ ప్రతినిధులతో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎన్. గోపి కృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండపేట యూనియన్ అధ్యక్షులు వెంకటేష్,సెక్రెటరీ దొరబాబు, రాయవరం యూనియన్ ప్రెసిడెంట్ వెంకటేష్, సెక్రటరీ ప్రసాద్, రెడ్డి బిక్కవోలు ప్రెసిడెంట్ అశోక్, సెక్రటరీ రఘు, విచ్చేసి నూతన కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిధులు తమ తమ యూనియన్ల నుండి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అసోసియేషన్ సీనియర్ సభ్యులు గౌరవ అధ్యక్షులు ఆర్ గోపాలకృష్ణ (జి.కె.స్టూడియో) వై సత్యనారాయణ (గాయత్రి స్టూడియో) ముఖ్య సలహాదారులుగా ఎం మురళీకృష్ణ )(వెంకటేశ్వర స్టూడియో) ఎస్.కె.దావూద్ (మయూరి స్టూడియో) వ్యవహరిస్తారని గౌరవ అధ్యక్షులు ఎన్. గోపి కృష్ణారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ సభ్యులంతా సమైక్యంగా కలిసికట్టుగా పనిచేసి నియమ నిబంధనలను సక్రమంగా ఆచరిస్తూ సంఘ పటిష్టతకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం గ్రూప్ సభ్యులకు ఐడి కార్డ్స్ అందజేశారు.నూతన అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాజు అసోసియేషన్ సభ్యులకు పోస్ట్ ఆఫీస్ లో రూ. 749 ప్రీమియంగా చెల్లించిరూ.15 లక్షల ప్రమాద భీమా చేయించడం జరిగింది.

## ప్రమాద అంచున ఉన్న పుల్కల్, పోచారం గ్రామ చెరువు కట్టలను సందర్శించిన జిల్లా ఎస్పీ..

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదు..
- అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్




**సంగారెడ్డి జిల్లా జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పుల్కల్ మండలంలోని పుల్కల్, పోచారం గ్రామాలలో చెరువు కట్టలు ప్రమాద అంచున ఉన్నట్లు సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. పుల్కల్, పోచారం గ్రామ చెరువులను ప్రత్యేకంగా సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎస్పీ. వరద ప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంభందిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పురాతన ఇండ్లలో నివాసం ఉండేప్రజలుసురక్షితప్రాంతాలకు చేరుకోవాల్సిందిగా సూచించారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ విస్టింగ్ నందు ఎస్పీ వెంబడి సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై విశ్వజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన ఫ్లెక్సీ వివాదం

- బిజెపి ఫ్లెక్సీలు చించేసిన దుండగులను పట్టుకొని శిక్షించండి
- కొత్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, పాలమూరు ఎంపీ డీకే అరుణ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా తిమ్మాపూర్, కొత్తూరు రహదారిలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని దుండగులు చించిన వివాదం చిలికి చిలికి గాలి వానలా మారి పోలీసు స్టేషన్ కు చేరుకుంది. దీనికిగాను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించి ఫ్లెక్సీలు చించేసిన దుండగులను తక్షణమే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొత్తూరు బిజెపి మండల అధ్యక్షులు అత్తాపూర్ మహేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వారితోపాటు కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి ఉన్నారు.




పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రం నుంచి వచ్చి జీవిస్తున్న రామారావు వయసు 30 సంవత్సరాలు వృత్తి పెయింటింగ్ పని చేస్తున్నాడు.రోజువారీ గానే పెయింటింగ్ పని కోసం ఓ కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు డ్రమ్ పై నుంచి పడిపోయి చెయ్యి విరిగి పోవడం జరిగింది. కంపెనీ యాజమాన్యం ట్రీట్మెంట్ చేయించడం జరిగింది . ఐతే డాక్టర్లు అతనిని మూడు నెలలు పాటు విశ్రాంతి తీసుకోవాలని చెప్పడం జరిగింది. మరి మూడు నెలలు ఇంటి దగ్గర కూర్చుంటే ఇంటి అద్దె , తినడానికి తిండి కి కావలసిన సరుకులు ఎలా వస్తాయి అని ఆలోచిస్తున్నాడు. దీని గురించి కంపెనీ వాళ్ళని అడుగుతే ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడంతో అతడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బొల్లారం బిజెపి అధ్యక్షుడు దగ్గరికి వెళ్లి అతని బాధ చెప్పడం జరిగింది. ఈ విషయంపై కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కంపెనీ మేనేజ్మెంట్ దగ్గరికి వెళ్లి అతను పేదవాడు మీ దగ్గర పనిచేస్తూ గాయమైనందుకు వైద్యం చేయించారు కనుక వారికి కృతజ్ఞతలు చెబుతూ,అతని మూడు నెలలు ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి కాబట్టి మీరు ఇంటిలో వంట కోసం నిత్యావసర వస్తువులు, ఇంటి అద్దె కోసం సహాయం చేయమని చెప్పడంతో మేనేజ్మెంట్ పూర్తిగా మూడు నెలల వరకు సామాన్లు, రూమ్ కోసం అద్దె మేమే భరిస్తామని ఒప్పుకోవడం జరిగింది. రామారావు తన కోసం వచ్చి మేనేజ్మెంట్తో మాట్లాడి సాయం చేసినందుకు ఆనంద్ కృష్ణారెడ్డి టి రవీందర్ రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.

## మునిపల్లి పోలీసు స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

- పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన..
- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా చెరువులు, కుంటల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి: ఎస్పీ పరితోష్ పంకజ్



**మునిపల్లి జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ఈసందర్భంగా పోలీసు స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్ పరిశీలించారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డును తనిఖీ చేస్తూ.., లాంగ్ పెండింగ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతినపూర్తిచేయాలన్నారు. ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు.సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని/ ఆధునిక సాంకేతికతనుఅందించుకోవాలని సూచించారు.ఆయా వర్టికల్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాను ముందు వరుసలో నిలపడానికి కృషి చేయాలని అన్నారు. సిబ్బంది అధికారులు పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని,24లో7అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్బీట్,పెట్రోల్లింగ్అధికారులు విధినిర్వాహణలోఅప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని, నేరాల నివారణకు, జరిగిన నేరాలను చేధించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ.. సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రమాద అంచున ఉన్న చెరువులు, కుంటల వద్దకు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని యస్.హెచ్.ఒ కు సూచనలు చేశారు. ఈ సందర్శనలో స్టేషన్ ఇంచార్జి బక్కన్న ఎ.ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

## సంగారెడ్డిలోని మహబూబ్ సాగర్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి జిల్లా జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** భారీ వర్షాలు కారణంగా మహబూబ్ సాగర్ చెరువు తూమును అలుగును పరిశీలించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి 24/7 సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.సంగారెడ్డి మున్సిపల్ పట్టణ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు ఇళ్లలోకి నీరు వస్తే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. మత్యకారులు చెరువులోకి వెళ్లకు ండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశం చారు. ప్రతిరోజు చెరువు నీటిమట్టాన్ని పరిశీలించి రిపోర్ట్ సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశం చారు. ముంపుకు గురైయే ఇండ్లను ముందుగా గుర్తించి, వారి ని ఆ ఇండ్ల నుండి ఖాళీ చేయించి వారికి తాత్కాలిక వసతి ఏ ర్పాటు చేయాలని రెవెన్యూమున్సిపల్అధికారులను ఆదేశించారు.

## విద్యుత్ స్తంభం ఏర్పాటు



**పులివెందుల టౌన్ జూలై 26:-** స్థానిక ఎర్రగుడిపల్లి లో కౌన్సిలర్ పురుషోత్తం డానియల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి వార్డు పర్యటన లో భాగంగా పడిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం గురించి మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ అధికారులతో మాట్లాడి పాత స్తంభం స్థానం లో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరగా విద్యుత్ అధికారులు వచ్చి పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేయడమే కాక మనోహర్ రెడ్డి కి,వరప్రసాద్ కి,కౌన్సిలర్ పురుషోత్తం కి,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి కి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది

# మీ బీజేపీకి బాధ్యత లేదా..?

- 12 సంవత్సరాలు అధికారంలో ఉండి ఉమ్మడి కొందుర్గుకు చేసింది ఏమీటీ ?
- ఎంపీకి వినతి పత్రం ఇచ్చారు కదా.. జానడంత పని తెచ్చినవా లక్ష్మీకాంత్ రెడ్డి గారూ
- మీరంతా సోషల్ మీడియా, మీడియాలలో హల్చల్ తప్ప మరొకటి లేదు..



12 సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కనీసం బ్రిడ్జి తెచ్చుకోలేని దుస్థితి మీది.. తట్టెడు మన్ను పోయలేని మీరు కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే అర్హత బీజేపీ నాయకులకు లేదనీ పార్లమెంటరీ కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ కోగురి పురుషోత్తం రెడ్డిబిజెపిపై విమర్శల అస్త్రం సంధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలక్షన్ ముందు ఓట్ల కోసం వెంకిర్యాల బ్రిడ్జికూల్చి బడ్జెట్ లేని ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పుడు బీజేపీ నాయకులు ఏం చేశారు? కానీ మా ఎమ్మెల్యే పాత కాంట్రాక్టర్ నుంచి కాంట్రాక్టు రద్దు చేసి కొత్త వారికి పనులు అప్పగించారు వారికి అన్నివిధాలుగా సహాయం చేసి పోయిన వారం పనులు ప్రారంభించడం జరిగింది కానీ వర్షం కారణంగా ఆటంకం ఏర్పడింది అలాగే హామ్ (హెచ్ ఏ ఎం పథకం) లో భాగంగా టేకుల్పల్లి లాలాపేట బ్రిడ్జ్ ల నిర్మాణానికి నిధులు మంజూరు కు ఎమ్మెల్యే శంకర్ చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి అనుమతికీ చర్యలు తీసుకోవడం జరిగిందనీ అతి త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. **బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు కళ్ళు లేని కబోదులు** ఈ రోజు గ్రామాలలో నిర్విరామంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు జరుగుతున్నాయనీ సన్న బియ్యం,రైతులకు సంవత్సర కాలంలో ఒక లక్ష నాలుగు వేల కోట్ల రూపాయల ఖర్చు చేయడం జరిగింది,21000 వేల కోట్లు రైతు రుణ మాఫీ చేసి రైతులకు రుణ విముక్తి కల్పించారు,తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రైతు బరోసా వేయడం జరిగింది ,రైతు భీమా, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం, రైతులకు ఉచిత విద్యుత్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ తో పాటు సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కింద ఉచిత గా 10 లక్షల వరకు వైద్యం వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్న ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎస్సీ వర్గీకరణ,బీసీ కులా గణన చేయడం ఓ గొప్ప చరిత్ర అని పార్లమెంటరీ నాయకులు పురుషోత్తం రెడ్డి అన్నారు బీజేపీ బీఆర్ఎస్ నాయకులకు ఈ అభివృద్ధి కనిపించడం లేదా కొందుర్గు కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ శంకుస్థాపన,స్పోర్ట్స్ మినీ స్టేడియం,షాద్ నగర్ టు పరిగి వయా కొందుర్గ నాలుగు లైన్ల రోడ్ పనులకు శ్రీకారం చుట్టారు. అనుమతుల కోసం చర్యలు చేపట్టడంజరుగుతుంది ఈ ఏడాది కాలంలో దాదాపు కొందుర్గు అభివృద్ధికిఎనలేని కృషి చేస్తున్న ఏ మ్మెల్యే శంకరన్న గారికి మండల ప్రజల తరుపున శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి మండలం లోని ప్రతి సర్పంచ్ ని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ గెలిపించి మీకు ఏ మ్మెల్యే శంకర్ బహుమతి గా ఇస్తామని పురుషోత్తం రెడ్డి అన్నారు అలాగే మండల ప్రజలు పార్టీలకు అతీతంగా ఏమ్మెల్యే శంకరన్న గారికి అండగా ఉండాలని కోరారు..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 27 జులై 2025



# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏ. శరత్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి

- జిల్లాలో వాగులు వంకలవల్లే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ
- భారీ వర్షాల కారణంగా చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయాలి
- జిల్లా అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష

**సంగారెడ్డి జిల్లా జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగావ్యవహరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ .శరత్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తోకలిసి జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గతంలో జిల్లా అంతట ఒకే విధమైన వర్షపాతం నమోదయ్యేదని, కానీ వాతావరణ సమతుల్యత కారణంగా ప్రస్తుతం ఒకే చోట భారీవర్షాలుపడుతూ ,మరోచోట కనీస వర్ష పాతం కూడా నమోదు కావడం లేదని భారీ వర్షాల కారణంగా తక్కువ సమయంలోనే వాగులు వంకలకు భారీ వరద వచ్చే అవకాశంఉందన్నారు. అలాంటి సమయాలలో అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టడానికి అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ , కమాండ్ కంట్రోల్ రూమ్ ల తో అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు . మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో మడ్ హౌస్‌లు (చెక్క మరియు గోడ మట్టితో నిర్మించిన నివాసాలు) ప్రమాదకరస్థితికిచేరుకుంటాయి ,అలాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు భారీ వర్షాల కారణంగా జిల్లాలో చెరువులు కుంటలు నిండి ఎక్కడైనా తూముల వద్ద కట్టల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే అధికారులు ముందుగానే గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో ఫిల్ చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నారింజవాగు, మొగుడంపల్లి వాగు, సంగారెడ్డి ఐఐటి సమీపంలోనినక్కవాగు ,నారాయణఖేడ్ ప్రాంతంలో నల్లవాగుప్రాంతాలలో,సంగారెడ్డిపట్టణంలోనిమహబూబ్నగర్



చెరువు పై భాగంలోని వరద కాలువలు ఇండ్లలోకి చేరే ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు . నారాయణఖేడ్ ప్రాంత గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్సిద్ధంచేసుకోవాలని సరిపడా మెడిసిన్ ముందుగా సిద్ధం చేసుకోవాలని ఏఎన్ఎం ఆశవర్కర్లనుఏర్పాటుచేసుకోవాలనివైద్యశాఖఅధికారులను ఆదేశించారు . సీజనల్ వ్యాధుల పట్ల ఏఎన్ఎం ఆశ వర్కర్లతో గ్రామాలలో అవగాహన కల్పించాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలను వేగవంతం కోసం ప్రభుత్వం సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులనునియమించిందని ఆయన తెలిపారు. గతంలో ఈ జిల్లాలో పనిచేసిన అనుభవం తనకు పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధికారులు తమ లక్ష్యాలను చేరుకునేలా లక్ష్యసాధనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, మూడు నెలల బియ్యం పంపిణీ వివరాలను సమీక్షించారు , వసతి గృహాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. వసతి గృహాల వంట మనుషులకు అవగాహన శిక్షణ ఇవ్వాలని సూచించారు . యూరియా ఫెర్టిలైజర్ షాపులు అంగన్వాడి కేంద్రాలు వసతి గృహాలు పాఠశాలలను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. నాణ్యత గల బియ్యం వసతి గృహాలకు అందేలాచర్యలుతీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ ,పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి టీంలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఎరువుల దుకాణాలలో పరిశ్రమలలో తనిఖీలు చేస్తూ యూరియా పక్కదారి పట్టకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , బీసీ సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని నాగ నిర్మల, గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---


# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

- షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ గిరిజన నాయకుడు రఘు ఫిర్యాదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు, శాంతికి భంగం కలిగించే చర్యలపై.. ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు ప్రజలందరికీ తెలుసు హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ స్థానిక నాయకుడు పి రఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుడు పి రఘు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఎఫ్ఐఆర్ నెంబర్ 748/ 2025 ద్వారా అనేక సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 352, 353 (2), 356(2) బిఎన్ఎస్ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షమించరాని నేరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించడం, అవమానకర రీతిలో మాట్లాడడం, హీరోయిన్ల ఫోన్లతో పాటు కౌశిక్ రెడ్డి భార్య ఫోన్ కూడా హ్యాక్ చేశారని నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం లాంటి చర్యలపై కేసు నమోదయింది.



**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయాలి..** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి విచారణ జరపాలని కాంగ్రెస్ ఆదివాసి గిరిజన నాయకుడు రఘు డిమాండ్ చేశారు. సమాజంలో ఉద్రిక్తతలు జరిగేలా చేస్తున్న నిరాధారమైన ఆరోపణల వ్యవహారంలో దీని వెనుక ఎవరు ఉండి చేయిస్తున్నారు ఎందుకు చేస్తున్నారు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు టిఆర్ఎస్ చేసే కుట్రలు తెలియాలని పేర్కొన్నారు. ఎవరు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు ప్రజలందరికీ తెలుసని తన ఫోన్ కూడా ఎవరు హ్యాక్ చేశారో తెలుసని రఘు స్పష్టం చేశారు. దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉందని ఫోన్ టాపింగులు చేసిన బాపతు ప్రజలందరికీ తెలుసు అని రఘు పేర్కొన్నారు. దీనిపై నిష్పక్షపాత విచారణ జరిపి కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రజల్లో బాగా అప్రతిష్టను మూట కట్టుకున్న నాయకులే తమకు జరిగిన లోటును భర్తీ చేసుకునేందుకు ఇతరులపై ఆ నెపాన్ని నెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని చివరకు కుటుంబ సభ్యులను కూడా బజారుకు లాగుతున్నారని ఇది సిగ్గుచేటని రఘునాయక్ పేర్కొన్నారు.



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Cyberabad P.S. Shadnagar Year 2025 FIR No. 748/2025 Date 26-07-2025
2. Acts & Section(s): 352,353(2),356(2) BNS,
3. a) Occurrence of Offence: Day Friday Date & Time From 25-07-2025 15:00:00
 Date & Time To 25-07-2025 16:00:00 Prior To Time Period 0
 b) Information Received at P.S.: Date & Time 26-07-2025 10:00
 General Diary Reference: Entry No 5 Date & Time 26-07-2025 10:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
 a) Distance and Direction From P.S.: 1.5 Kms, North-West Beat No. 3
 b) Address Place At Advocates Colony, Shadnagar Area/Mandal Farooqnagar Street/Village Farooqnagar (U.A)
 City/District RANGA REDDY State Telangana PIN 509216
 c) In case, outside the limit of this Police Station, then
 Name of P.S. District
6. Complainant / Informant:
 a) Name P Raghu Adivasi Congress State Co-coordinator
 b) Father's /Husband's Name Redya Naik
 c) Date/Year of Birth Age 44 Years
 d) Nationality India e) Caste Others
 f) Passport No Date of Issue Place of Issue
 g) Occupation Politicians Mobile No. 9550468612
 h) Address House No 23-20/1, Advocate Colony Farooqnagar Area/Mandal Farooq Nagar Street/Village Shadnagar
 City/District RANGA REDDY State TELANGANA PIN 509216
7. D... of known/suspected/unknown accused ... full particulars:
 Serial No : 1
 a) Name Padi Kaushik Reddy



## థాంక్యూ ఎమ్మెల్యే గారు..

- సీఎస్కే, ప్యారడైజ్ కాలనీ మెయిన్ రోడ్డుకు మహార్దశ
- షాద్ నగర్ 10వ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు శ్రావణి

షాద్ నగర్‌లోని పదవ వార్డు పరిధిలో గల సీఎస్కే పారడైజ్ కాలనీ మెయిన్ రోడ్డు సిసి రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. నాలుగు కోట్ల నిధులతో ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని వార్డు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు శ్రావణి మీడియాకు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో వెంటనే పనులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె మీడియాకు తెలిపారు. సీఎస్కే అదేవిధంగా ఇతర కాలనీల విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో చొరవ చూపుతూ ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను విను వెంటనే చేపట్టడం శుభసూచకమని ఆమె పేర్కొన్నారు. ఎంతోకాలంగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎట్టకేలకు ఎమ్మెల్యే శంకర్ చొరవతో మౌలిక సదుపాయాలు ఏర్పడుతున్నాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు..

## తెలంగాణ జాగృతి రాజకీయ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న తెలంగాణ జాగృతి కన్వీనర్ ఎండీ ముస్తఫా

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక ఉపన్యాసంతో శిక్షణ తరగతులు ప్రారంభం.. శిక్షణ తరగతుల్లో పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ప్రజాప్రతినిధుల విధులు, బాధ్యతలు, రాజ్యాంగంలో ఏయే అంశాలను పొందుపరిచారు.. ప్రజలకు సేవతో ప్రజలకు చేరువ కావాలంటే నాయకుడు వ్యవహరించాల్సిన తీరు సహా అన్ని రకాల శిక్షణ తరగతులు ఉంటాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు బాలాజీ ఉదయ్, పాండు నాయక్, శ్రీను నాయక్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



---


# శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిది: పి ప్రవీణ్య జిల్లా కలెక్టర్






- సైనికుల త్యాగాల వల్లే మనం ప్రశాంతంగా ఉన్నాం: పరితోష్ పంకజ్, ఎస్పి, సంగారెడ్డి జిల్లా
- విశ్రాంత సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

**సంగారెడ్డి జిల్లా జూలై 26 తెలుగు వెలుగు ప్రతినిధి:** మన దేశంలో శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా విశ్రాంత సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లు హాజరయ్యారు . ముందుగా ఈ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ,ఎస్పీ పరితోష్ పంకజ్ లు జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ... భవిష్యత్తు తరాలకు దేశభక్తిని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంత దోహదం చేస్తాయన్నారు.




1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో మన సైనికులుతమ ప్రాణాలను పణంగా పెట్టి పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా ప్రతి ఏటా జూలై 26 వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ జరుపుతున్నట్లు తెలిపారు. దేశ భద్రత విషయంలో మన దేశ సైనికులు ఎక్కడ రాజీ పడకుండా ఎన్నో త్యాగాలు చేసి దేశ పరిరక్షణలో భాగస్వాములు అవుతున్నారన్నారు. అలాంటి మహనీయుల గూర్చి భవిష్యత్తు తరాలకు తెలియజేప్పాడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఎన్ సిసి, ఎన్ ఎస్ ఎస్ లాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ... సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న త్యాగాల ఫలితంగానే మనం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. దేశ సేవ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని సైనికుల త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసం విజయ్ దివస్ను నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. సైనికులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశ భద్రత కోసం పాటుపడాలని దేశభక్తిని విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వంత్ సైనిక సంక్షేమ సంఘం నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను తప్పుదోవ పట్టేలా వ్యవహరించకండి..

**● యూరియా కొరత పై షాద్ నగర్ మార్కెట్ కమిటీ స్పష్టీకరణ కరుణాకర్ స్పష్టీకరణ**



కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టేలా వ్యవహరిస్తున్నారని, రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని,యూరియా సరిపడా యూరియా ఉందని వెల్లడించారు షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్...కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పడం పట్ల మీడియా ద్వారా స్పందించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంత లా వ్యవహారిస్తూ,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.స్థానిక ఎమ్మెల్యే శంకర్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని మాట్లాడుతున్నారని తెలిపారు.ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు.రైతులకు కావాల్సిన యూరియా ఉందన్నారు. కేశంపేట, కొత్తపేట, తొమ్మిది రేకుల గ్రామాలలో రైతులకు కావాల్సిన యూరియా నిలువలు ఉన్నాయన్నారు.రైతులు పట్టా పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి కావాల్సిన యూరియాను తెచ్చుకోవాలన్నారు.

# జెడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం...



అధునాతన రోబోటిక్స్ వైద్య చికిత్సతో నూతనంగా ఏర్పాటుచేసిన జెడ్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డిఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్యే కేపీ వివేక్ ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన జడే స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.సుచిత్ర, కొంపల్లి ,మేడ్చల్ ప్రాంతాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. దీనిని డాక్టర్లు అడ్డాగా మారిందని అన్నారు.జడే హాస్పిటల్ కొంపల్లిలో మొట్టమొదటిసారి రోబోటిక్ సర్జరీ డాడీ ప్రొసీజర్ ఉన్నటువంటి హాస్పిటల్ అన్నారు.ఆంకాలజీ, ఆర్థోపెటిక్, న్యూరాలజీ, యూరాలజీ లాంటి అన్ని డిపార్ట్మెంట్ లతో హాస్పిటల్ ని ప్రారంభించారన్నారు. ఈ హాస్పిటల్ లో దాదాపు 20 నుంచి 25 మంది పైగా స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారన్నారు. 80 బెడ్లు సామ్యర్థంతో ప్రారంభించారన్నారు.ఈ హాస్పిటల్ నడిపేదంతా కూడా డాక్టర్ లే అని చెప్పారు. ఈ వైద్య సదుపాయం మధ్యతరగతి మరియు పేద ప్రజలకు కూడా అందేలాగా చూడాలని మీరు అనుకున్నంత రీతిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ అనుభవం గల డాక్టర్ల బృందంచే ఏర్పాటుచేసిన జెడ్ స్పెషాలిటీ హాస్పిటల్" యాజమాన్యానికి శుభాకాంక్షలు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికనుగుణంగా శివారు ప్రాంతాలలోని ప్రజలకు రోబోటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన "జెడ్ స్పెషాలిటీ హాస్పిటల్" ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి" మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎమ్మెల్యే మల్లారెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్ మరియు డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి

**- తీవ్ర దిగ్భ్రాంతికి మహబుబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్ నగర్ చౌరస్తాలో ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం రెండు అమూల్యమైన ప్రాణాలను కబళించింది. ఈ సంఘటన తీవ్రంగా కలిచి వేసిందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి విచారం వ్యక్తం చెశారు. ఎంతో భవిశ్యత్తు ఉన్న విద్యార్థిని మరియు తండ్రి మరణం ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరం. కూతురుని కళాశాలకు పంపేందుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి, కూతురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ తరహా ఘటనలు ఎక్కడ కూడా చోటు చేసుకోవద్దని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతి చెందిన తండ్రి,కూతురు ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా రహదారులు గుంతల మయంగా మారాయి, ప్రజలు, విద్యార్థులు అత్యవసరమైతేనే బయటికి రావాలి ,వాహనాలు నెమ్మదిగా నడపాలని సుచించారు.మృతి చెందిన తండ్రి, కూతురుల ఆత్మకు శాంతి చేకూరాలని ,ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యాని ఇవ్వాలనీ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు..

# ఎంపీ డీకే అరుణ ఫ్లెక్సీల చించివేత

**● తిమ్మాపూర్ చౌరస్తాపై పెట్టిన ఫ్లెక్సీలను తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు**

**● ఆందోళన వ్యక్తం చేస్తున్న బిజెపి కార్యకర్తలు**



పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు బిజెపి నాయకురాలు డీకే అరుణ ఫ్లెక్సీలను రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారు. దీంతో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మండలం తిమ్మాపూర్ నియోజకవర్గ ముఖ కేంద్రం వద్ద రాత్రి బిజెపి కార్యకర్తలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రాక సందర్భంగా ఫ్లెక్సీలు కట్టారు. ఈ ఫ్లెక్సీలలో కొన్నింటిని చింపి చిందరవందరగా పడేయడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగా భారతీయ జనతా పార్టీని ఎదుర్కోలేక ఇలాంటి దొంగచాటు పనులు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారి పేర్కొన్నారు.

# తండ్రి కూతుళ్ళ మృతికి కారణం వీళ్ళే..

**● మున్సిపల్ అధికారులు , ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యమే**

**● షాద్ నగర్ యువ నాయకుడు ఆర్ ఎన్ రాము సంచలన వ్యాఖ్యలు**

**● ఇలాంటి ఘటనలు బాధాకరమన్న రాము**



షాద్ నగర్ నడి చౌరస్తాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆయిల్ ట్యాంకర్ బైకును ఢీకొన్న ఘటన సందర్భంగా తండ్రి కూతుర్లు అక్కడికక్కడే మృత్యువాత పడడం చాలా బాధాకరమని పట్టణానికి చెందిన యువ నాయకుడు, సినీ ఆర్టిస్ట్ ఆర్ఎన్ రాము ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి చాలామంది బాధ్యత వహించాల్సి ఉంటుందని రాము సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓవైపు మున్సిపాలిటీ రోడ్డు విస్తరణ చేపట్టకపోవడం, మరోవైపు వ్యాపారస్తులు సహకరించకపోవడం, అధికారులు కూడా కాలయాపన చేయడం, రాజకీయ నాయకులు నిర్లక్ష్యం చేయడం తప్ప మరొక కార్యక్రమం కాదని దీనికి అధికారులతో పాటు వ్యాపారస్తులు కూడా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి అవస్థలు అందరికీ వస్తాయని గతంలో అనేక సంఘటనలు నిరూపించాయని ఎంతోమంది చనిపోతున్నా తమ పద్ధతి, తీరు మారడం లేదని రాము పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపడితే ఇలాంటి ప్రమాదాలు అరికట్టవచ్చని ట్రాఫిక్ సమస్య కూడా విపరీతంగా ఉంటుందని రోడ్లు విస్తరణ జరిగి వాహనాల రాకపోకలకు వెసలు బాటు కల్పిస్తే ఇలాంటి ప్రమాదాలు జరగవని రాము అభిప్రాయపడ్డారు. మున్సిపల్ అధికారులు , ఆర్ అండ్ బి అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం ఇలాంటి ప్రమాదాలు అరికట్టే విధంగా వెంటనే అధికారులు ఉన్న ప్రవర్తన చేసి రోడ్డు వెడల్పు చేసే విధంగా కృషి చేయాలని రాము సూచించారు. చనిపోయిన తండ్రి కూతుర్ల వ్యవహారంలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు వారి కుటుంబానికి తీవ్ర సానుభూతి తెలియజేశారు. దీనికి అధికారులు వ్యాపార సంస్థలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..?

**● కాంగ్రెస్ పార్టీకి ఓట్లు - ప్రజలకు పాట్లు ● మండలంలోని వెంకిర్యాల, గంగన్నగూడ, లాలాపేట, విశ్వనాథపురం, టేకులపల్లి వాగులపై బ్రిడ్జీలు లేక ప్రజలకు తీవ్ర ఇక్కట్లు ● కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కొందుర్గు మండలంపై పగబట్టాయి ● బీఆర్ఎస్ కూల్చింది, కాంగ్రెస్ తమాషా చూస్తుంది ● ఎన్నికలకు ముందు బ్రిడ్జిల దగ్గర ధర్నా చేసిన కాంగ్రెస్ నాయకులకు సోయుందా? ● బ్రిడ్జిల నిర్మాణం చేపట్టకపోతే గ్రామస్తులతో కలిసి పోరాటాలకు సిద్ధం ● బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర ఆగ్రహం**




కొందుర్గు మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వెంకిర్యాల, గంగన్నగూడ, విశ్వనాథపురం, లాలాపేట, టేకులపల్లి వాగులు ఏకదాటిగా పారుతున్నడంతో వాగులు దాటేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. గతంలో బ్రిడ్జీల దగ్గర ధర్నాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచాక బ్రిడ్జిల నిర్మాణాన్ని విస్మరించడం "ఓడ మల్లన్న" సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొందుర్గు మండలం లీడ్ ఇచ్చినా, కాంగ్రెస్ పార్టీ కొందుర్గు ప్రజలకు పంగనామాలు పెడుతుందని అన్నారు. మూడేళ్ల క్రితం వెంకిర్యాల వాగును గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూల్చితే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొందుర్గు మండలంపై పగబట్టాయని, ప్రజా సమస్యలు పట్టని రెండు పార్టీలను ప్రజలు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పాతిపెట్టాలని సూచించారు. మండలంలోని బ్రిడ్జీల నిర్మాణం చేపట్టకపోతే గ్రామస్థులతో కలిసి పోరాడతామని, బ్రిడ్జీల నిర్మాణం చేపట్టే వరకు కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగనియ్యమని హెచ్చరించారు

# గ్రూపుల్లేవ్.. రాజకీయాల్లేవ్..!

**● టైం వచ్చినప్పుడు కలిసి పని చేస్తాం.. ● ప్రస్తుతం పార్టీని బలోపేతం చేయడం పైనే దృష్టి.. ● రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తా.. ● నేతలు, కార్యకర్తలతో మాట్లాడుతా.. షాద్ నగర్ మీడియాతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు**




బిజెపిలో గ్రూపులు లేవు.. రాజకీయాలు ఉండవు.. టైం వచ్చినప్పుడు అందరూ కలుస్తారు.. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తారు.. అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. తిమ్మాపూర్ వద్ద బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎంపీ డీకే అరుణతో కలిసి పాలమూరు జిల్లాలో పర్యటిస్తానని, ఇక్కడ మేధావులు, నేతలు కార్యకర్తలతో మాట్లాడతానని తెలిపారు. తదుపరి ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో కూడా పర్యటించాల్సి ఉందన్నారు. పార్టీని రాష్ట్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఇక్కడ తనకు పాలమూరు ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ తో పాటు, నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, అచ్చంపేట ప్రాంతాలలో పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు.షాద్ నగర్ నియోజకవర్గంలో శ్రీ వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇలాంటి నాయకులు వేర్వేరు గ్రూపులుగా మారడంపై మీడియా అడిగిన ప్రశ్నపై ఆయన స్పందిస్తూ గ్రూపులు ఇక్కడ లేవని, సమయం వచ్చినప్పుడు అందరూ కలిసి పని చేస్తారని స్పష్టం చేశారు. రామచంద్రారావు వెంట ఎంపీడీకే అరుణ, రాజభూపాల్ గౌడ్, షాద్ నగర్ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అందే బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, దేపల్లి అశోక్ గౌడ్ తదితర నాయకులు ఉన్నారు..

# ఇదిగో తమ్ముడు తిను..!

**- అక్కా ఆప్యాయత.. తమ్ముడి ఆరగింపు**

**- ఎంపీ డీకే అరుణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావుల మధ్య సంభాషణ**

**- పేపరస్ పోర్టు రిసార్ట్స్ వద్ద అల్పాహార విందు సమయంలో ఆసక్తికర సన్నివేశం**

**- డీకే అరుణ తెచ్చుకున్న అల్పాహారాన్ని రామచంద్రరావుకు వడ్డించిన డీకే అరుణ**



తమ్ముడు ఇదిగో సుశీల (ఉగ్గాని) తినండి.. అంటూ తనకోసం తెచ్చుకున్న అల్పాహారం ఉగ్గానిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావుకు పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఆప్యాయతగా వడ్డించారు. మహబూబ్ నగర్ జిల్లా పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ముఖద్వారం తిమ్మాపూర్ వద్ద అభిమానులు పెద్ద ఎత్తున ఎంపీ డీకే అరుణ అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం పలికారు. అనంతరం కొత్తూరు వద్ద ఉన్న పేపరస్ పోర్టు రిసార్ట్స్ వద్ద అల్పాహార విందును పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఆసక్తికర సన్నివేశం అక్కడ కనిపించింది. అల్పాహారం వడ్డిస్తున్న సమయంలో ఎంపీడీకే అరుణ తాను సొంతంగా అల్పాహారం వెంట తెచ్చుకున్నారు. అయితే తన టిఫిన్ బాక్సులో సుశీల (ఉగ్గాని) తినమని చెప్పారు. తమ వైపు ఉగ్గానిని సుశీలగానే పిలుస్తారని ఆసక్తికర చర్చ జరిగింది. స్వయంగా డీకే అరుణ తాను తెచ్చుకున్న ఉగ్గానిని పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావుకు ఆప్యాయంగా వడ్డించారు. అల్పాహార విందు సమయంలో అక్కడ బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అందరు తదితరులు ఉన్నారు..

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతుళ్లు మరణించడం ఎంతో బాధాకరం

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి ● ఇలాంటి ఘటనలు హృదయాన్ని కలిచి వేస్తున్నాయని ఆవేదన**



షాద్ నగర్ పట్టణంలోని చౌరస్తాలో ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతుర్లు దుర్మరణం పాలు కావడం ఎంతో బాధాకరమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మీడియా ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ జరిగిన సంఘటన ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తుతో తన కూతురిని చదివించేందుకు పొద్దున్నే బైక్ పై వెళ్తున్న తండ్రి కూతుర్లు అనుకోని సంఘటనతో లారీ కిందపడి ప్రమాదంలో మృత్యువాత పడడం జీర్ణించుకోలేకపోతున్నామని తెలిపారు. కూతురు చదువుకోమని వెళుతున్న సందర్భంగా ఈ ఘటన జరగడం ఎంతో దురదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు హృదయాన్ని ద్రవింపజేస్తాయని ఆయన పేర్కొన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని మనం తప్పు చేయకపోయినా ఎదుటి వాళ్ళు చేసే తప్పుకు అమాయకులు ఇలా బలవుతుంటారని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. రోడ్లపై ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ శాఖకు కూడా తను ఆదేశించినట్లు తెలిపారు. చిన్న చిన్న కారణాలతో ప్రజల ప్రాణాలు పోకూడదని ఆయన స్పష్టం చేశారు. వృద్ధుల కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు..

# కమల వీరుడు.. రామచంద్రుడు

● నూతన అధ్యక్షుడిని ఘనంగా స్వాగతించిన బిజెపి నేతలు.. ● జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు సైతం ఘన స్వాగతం... ● తిమ్మాపూర్ చౌరస్తాలో కమలనాధుల సందడి.. ● మొదటిసారి ఉమ్మడి పాలమూరు జిల్లాకు రాంచందర్రావు.. ● ఇది బిజెపికి శుభ పరిణామం అంటున్న నాయకులు








కార్యకర్తగా అడుగుపెట్టి, పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలను చేపట్టి ఉమ్మడి పాలమూరు జిల్లాలో తొలిసారి అడుగు మోపిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు తిమ్మాపూర్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఆయనతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణకు కూడా నాయకులు ఘనస్వాగతాన్ని పలికారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అందే బాబయ్య, పాలమూరు ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పూర్ణ కుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. తిమ్మాపూర్ వద్ద గల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేయించారు. పెద్ద ఎత్తున బిజెపి నాయకులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. కట్ట సుధాకర్, చేవెళ్ల మహేందర్, పాపారావు, దేపల్లి అశోక్ గౌడ్, చెంది మహేందర్ రెడ్డి, పవన్ కుమార్, వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రణధీర్ గౌడ్, మహేందర్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీకృష్ణ, మల్చలం మురళి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.నూతన అధ్యక్షుడిని ఘనంగా స్వాగతించిన బిజెపి నేతలు.. జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు సైతం ఘన స్వాగతం... తిమ్మాపూర్ చౌరస్తాలో కమలనాధుల సందడి..మొదటిసారి ఉమ్మడి పాలమూరు జిల్లాకు రాంచందర్రావు..ఇది బిజెపికి శుభ పరిణామం అంటున్న నాయకులు. **బిజెపి బలోపేతం అవుతుంది..నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి** రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అత్యంత బలోపేతమైన శక్తిగా ఎదుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలో పనిచేసే ఘనవిజయం సాధిస్తామని పేర్కొన్నారు. ఆయన రాకతో కార్యకర్తలలో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో జాతీయ నాయకురాలు సుష్మా స్వరాజ్ ను, 2018 ఎన్నికల్లో జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షాను, ఎంతో మంది నాయకులకు స్వాగతం పలికిన తిమ్మాపూర్ గడ్డ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చేసి అధికారంలోకి వస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతుళ్ళ మృతి


● షాద్ నగర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన రియల్టర్ మచ్చేందర్

● షాద్ నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో నివాసం - పెద్ద షాపూర్ సొంత గ్రామం

● మచ్చేందర్‌కు ఒకటే కూతురు మైత్రి










షాద్ నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన తండ్రీ కూతుళ్ళ సంఘటన పలువురిని కలచివేసింది. పట్టణంలోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటున్న మచ్చేందర్ (48) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడని స్థానికులు చెబుతున్నారు. అతనికి ఒక్కటే కూతురు మైత్రి ఉంది. వర్ధమాన్ కళాశాలలో ఈ విద్యార్థిని బీటెక్ చదువుతోంది. మచ్చేందర్ స్వగ్రామం పెద్ద షాపూర్ అని స్థానికులు తెలిపారు. వ్యాపార రీత్యా శ్రీనివాస కాలనీలో ఇక్కడే నివాసం ఉంటూ సెటిల్ అయ్యారని చెబుతున్నారు. కూతురుని వర్ధమాన్ కళాశాలకు ఉదయం తన బైక్ పై ఎక్కించుకొని షాద్ నగర్ బస్ స్టేషన్లో విడిచిపెట్టడానికి తండ్రి వెళ్తున్నాడు. ఈ సమయంలోనే అతివేగంగా వచ్చిన ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో తండ్రి కూతుళ్లు ఇద్దరు లారీ కింద పడ్డారు. సంఘటనా స్థలంలోనే కాసేపు రక్షించమని అందర్నీ వేడుకున్నారు. ప్రమాద ఘటన తీవ్రస్థాయిలో ఉండడంతో వారు కొద్దిసేపట్లోనే మరణించారు. మచ్చేందర్ విషాద సంఘటనను చూసిన స్థానికులు, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతు పండుగ సంబరాలు జరపడం కాదు

రైతులకు సరిపడింత యూరియని అందించండి: ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి

కేశంపేట్, కొత్తపేట పిఎసిఎస్ కార్యాలయలలో యూరియా కొరకు బారులు తీరిన రైతులు

పోలీసులను కాపలా పెట్టి యూరియా సరఫరా చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

రెండు రోజుల్లో రైతులందరికీ సరిపడినంత యూరియా అందించాలి

రైతులందరికీ అన్ని చోట్ల యూరియాని అందుబాటులో ఉంచేలా అధికారులు దృష్టి పెట్టాలి

సొంత జిల్లాలోనే రైతులకు యూరియా సరిపడా అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు..?

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి





సొంత జిల్లాలోనే రైతులకు యూరియాని సరిపడా అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏంసమాధానం చెబుతారని యూరియా కొరత పట్ల ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యంపై మండిపడ్డారు.పంట దిగుబడి పెరగాలంటే యూరియా ప్రాముఖ్యత ఎంత ముఖ్యమైందో తెలిసికూడా రైతులకు సరిపడా యూరియాని అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు యూరియా సరఫరా చేయాలంటే పోలీసులను కాపలా పెట్టుకొని మరీ సరఫరా చేయడం ప్రభుత్వ వైఫల్యానికి ఇది నిదర్శనమని ఇదే నా రైతులపైన చూపించే ప్రేమా? రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండగ సంబరాలను గొప్పగా ప్రచారం చేసుకొని సంబరాలు జరుపుకోవడంలో చూపిన శ్రద్ధ సమయానికి రైతులకు యూరియా అని సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని దీనికి నిదర్శనమే షాద్ నగర్ లోని కేశంపేట మండలంలోని కేశంపేట మరియు కొత్తపేట పిఎసిఎస్ కార్యాలయాల వద్ద రైతులందరూ పెద్ద సంఖ్యలో బారులుతీరిన సందర్భాన్ని చూస్తే జిల్లాలో యూరియా కొరత ఎంత మొత్తంలో ఉందో అనేది స్పష్టంగా కనబడుతుందని కొరత ఉన్నందుకే పోలీసులను కాపలా పెట్టి యూరియాని అందిస్తున్నారని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడూ రైతులకు యరియా కొరకుగాని విత్తనాల కొరకుగాని ఎప్పుడూ బారులు తీరలేరని గుర్తు చేస్తూ,రెండు రోజుల్లో రైతులకు సరిపడినంత యూరియాని అందుబాటులోకి తీసుకువచ్చే దానిపైన జిల్లా మంత్రులు,అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు..



# రైతులు ఎలాంటి అపోహలు నమ్మొద్దు

● ఫరూక్ నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి విశాంత్ కుమార్


● సరిపడా యూరియా అందుబాటులో ఉంది

రైతులకు ఈ సీజన్లో యూరియా సరిపడా ఉందని యూరియా విషయంలో ఎలాంటి అపోహలు నమ్మకూడదని ఫరూక్ నగర్ మండలం వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, మరియు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఫరూక్ నగర్ మండలానికి ప్రతి రోజు 75 మెట్రిక్ టన్నుల (1500బస్తాలు ) యూరియా ప్రాథమిక వ్యవసాయ సోసిటీ (ప్యాక్స్ )మరియు రైతు సేవ కేంద్రాల (ఆగ్రోస్ ) ద్వారా మండలానికి సరిపడా యూరియా రావడం జరుగుతుందనీ స్పష్టం చేశారు. రైతు సోదరులు ఎలాంటి అపోహలు నమ్మవద్దు, వ్యవసాయ శాఖ అధికారుల పరివేక్షణలో రైతులకు సరిపడా యూరియా ఇప్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఫరూక్ నగర్ మండలానికి 950 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందన్నారు. షాపుల వారిగా నేడు యూరియా నిలువల వివరాలను ఆయన మీడియాకు విడుదల చేశారు.**నేడు షాపుల వారీగా యూరియా నిల్వల వివరాలు** ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ(ప్యాక్స్ ) -25మెట్రిక్ టన్నులు(550బస్తాలు ఆగ్రో రైతు సేవ కేంద్రం(ఆగ్రోస్ 2)కేశంపేట రోడ్ షాద్నగర్ -20మెట్రిక్ టన్నులు (450బస్తాలు )ఆగ్రో రైతు సేవ కేంద్రం ,మొగిలిగిద్ద .25మెట్రిక్ టన్నులు (500బస్తాలు )మన గ్రోమోర్ సెంటర్ ,కేశంపేట రోడ్ షాద్నగర్ .10 టన్నులు (250బస్తాలు )రాఘవేంద్ర కమర్షియల్ కార్పొరేషన్ -1.2టన్నులు వసుంధరా ఏజెన్సీస్ -1.17టన్నులు శ్రీ సాయి ఫెర్టిలైజర్స్ -1టన్నులు శ్రీ కృష్ణ ఫెర్టిలైజర్ పరిగి రోడ్ షాద్నగర్ -1.25మెట్రిక్ టన్నులు పైన తెలిపిన విధంగా మొత్తం ఫారూక్నగర్ మండలంలో దాదాపుగా (100మెట్రిక్ టన్నుల )2000 బస్తాల యూరియా అందుబాటులో ఉన్నది

# డీకే అరుణ ఫ్లెక్సీల చించివేతలో ట్విస్ట్..!


● లోగోట్టు పెరుమాళ్ళ కెరక..? ● ఫ్లెక్సీ ధ్వంసం వెనుక ఎవరి హస్తం..?

● పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అభిమానుల మండిపాటు



షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ నియోజకవర్గ మహా ద్వారం వద్ద ఏర్పాటుచేసిన పాలమూరు ఎంపీ డీకే అరుణ ఫ్లెక్సీలను చించిన ఘటనలో మరో ట్విస్ట్ వెలుగు చూస్తుంది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాలమూరు జిల్లా పర్యటన వస్తున్న సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గ ముఖ కేంద్రం వద్ద ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయబడ్డాయి. స్థానిక నేతలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్యలు ఈ ఫ్లెక్సీలు వారి అభిమానంతో ఏర్పాటు చేశారు. రామచంద్రారావు రాక సందర్భంగా ఆయన ఫోటోలతో పాటు ఎంపీ డీకే అరుణ ఫోటోలు కూడా వేసి తమ అభిమానాన్ని చాటుకుంటూ ఫ్లెక్సీలు పెట్టారు. అయితే మిగతా నాయకుల ఫ్లెక్సీలు యధా విధంగా ఉన్నాయి కానీ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పెట్టిన రౌండ్ ఫ్లెక్సీలు మాత్రమే కొందరు ధ్వంసం చేయడం పట్ల పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు అనుచరులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కావాలనే దుర్బుద్ధితో కొందరు ఈ ఫ్లెక్సీలు కావాలని తొలగించినట్లు ఆయన అభిమానులు ఆరోపిస్తున్నారు. డీకే అరుణ రామచంద్రరావు రాక సందర్భంగా ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసినవి మాత్రమే తొలగించడంలో ఆంతర్యం ఏమిటనే ప్రశ్న ఉదయిస్తుంది. మరి ఇంత చిల్లర చేష్టలు అవసరమా అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు అంటున్నారు. రాజకీయంగా తమ నాయకుడిని ఎదుర్కోలేక కొందరు చౌకబార్ పనులకు శ్రీకారం చుడుతున్నారని అభిమానులు అంటున్నారు. ఏది ఏమైనా లోగోట్టు పెరుమాళ్ళ కెరక..?

# ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నియోజకవర్గ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యల కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన అన్నిశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విస్తారంగా వర్షాల నేపథ్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ వాటర్ వర్క్స్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలు, ఇతర ముంపు ప్రాంతాల్లో ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు, ఇతర విభాగాలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏమైనా సమస్యలు తలెత్తితే ఆ ప్రాంతం నుండి ఫిర్యాదు వచ్చినప్పుడు వెంటనే స్పందించి తగిన సహాయ సహకారాలు అందించాలని, ఇతర చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# సమసమాజ స్థాపనే కమ్యునిష్టుల ధ్యేయం: కూనంనేని

## యువత పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలి: పువ్వాడ

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** యువత పార్టీకి వెన్నుదున్నుగా ఉంటూ ముందుకు సాగాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరావు అన్నారు. అశ్వారావుపేట మండల కేంద్రంలోని శ్రీశ్రీ కళ్యాణ వేదిక మియా జానీ నగర్లో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు శనివారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా అరుణ పతాకాన్ని ఎగుర వేసిన అనంతరం పువ్వాడ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాల్లో మార్పులు తప్పని సరిగా జరగాలని, దేశ ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో గణనీయమైన పురోగతి సాధించాలంటే ప్రస్తుతం బిజిపి పోకడలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంత్కైనా ఉందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు కావస్తుందోని, నాటి స్వతంత్రోధ్యమ నుండి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిన సిపిఐకే ఉందన్నారు. ఈ తరం యువత రాజకీయాల పట్ల అసక్తి కనబరిచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని సూచించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లవుతోందని, రానున్న మరో వందేళ్లలో






కూడా ప్రజలతో మమేకమై ఉంటుందన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో పునీతమైన ఎర్రజెండా అజరామరమని చెప్పారు. ప్రజల కోసం, పేదల కోసం కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, కానీ నేడు దేశంలో ఉన్న చాలా పార్టీలు అధికారం కోసం మాత్రమేపుట్టాయని చెప్పారు. సమాజంలో కారు చీకట్లు అలుకున్న వేళ కాంతి రేఖగా ఉండేదే కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ప్రజల పక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరివల్ల కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం విశ్వవ్యాపితమని ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ మానవాళికి కొత్త వెలుగులు నిచ్చారన్నారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతోందని ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనే ఉన్నారని, దోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. బల్లోజు అయోధ్య, భాగం హేమంతరావు, ఎస్కె షాబీర్పాషా, మౌలానా, వాసిరెడ్డి సీతారామయ్య, దండి సురేష్, సయ్యద్ సలీమ్, ఎండి మునీర్, దారయ్య, పుల్లారెడ్డి, గన్నెన రామకృష్ణ, విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హీరోయిన్ల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కలకలం

**- పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద హైటెన్షన్**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి, జూలై 26** :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో పెనుదుమారం రేపుతున్నాయి. "హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నాడు సీఎం ప్రైవేట్ హ్యాకర్లతో కలిసి వారిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు" అంటూ ఆయన చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ మహిళా నేత కల్వసుజాత ఫిర్యాదు చేయగా, శనివారం రాజేంద్రనగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మరో ఫిర్యాదు చేశారు. తాజగా పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసు కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా ఎన్ఎస్యూఐ సభ్యులు ఇంటి ముట్టడికి పిలుపునివ్వగా, మరోవైపు కౌశిక్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకుంటున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ అక్కడికి చేరుకున్నారు. పరిస్థితి అప్రమత్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టారు. ఈ రాజకీయ దుమారం ఎంత దూరం వెళ్తుందో వేచి చూడాల్సిందే.

# ప్రజా సంఘాల నాయకుల అరెస్ట్ అప్రజాస్వామ్యం

**- విడిసిల ఆగడాలను అరికట్టండి**








**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏరుగట్ల మండలం)** తాళ్లరాంపూర్ గ్రామంలో విడీసీల దౌర్జన్యం హెచ్చరిల్లిపోతుంది. గ్రామంలో ఉండే గౌడ సంఘాలను తదితర సంఘాలను బహిష్కరిస్తూ పైశాచికానందం పొందుతున్నారు. ఈ విషయమే ఎన్నో రోజులుగా న్యాయం చేయాలని ఉద్యమం సాగుతున్న క్రమంలో ఈరోజు ముగ్గురు వ్యక్తులతో పాటు పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది .అందులో భాగంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ , బి దేవారం, టిడిపి నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ నాయకులు ప్రజాసంఘాల నాయకులు జి కిషన్ సత్తేమ్మ PDSU జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్ దయ్యాల సింగ్ ల బృందం అవగాహన సదస్సులో పాల్గొనడం కోసం బయలుదేరితే మార్గమధ్య మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపి అరెస్ట్ చేయడం సిగ్గుచేటు. ప్రజా సమస్య లపై మాట్లాడితే అక్రమ నిర్బంధాలు చేయడమా తక్షణమే అరెస్ట్ చేసిన నాయకులని విడుదల చేసి అవగాహన సదస్సుకు ప్రజా సంఘాల నాయకులని పంపించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి అక్రమ అరెస్టులను ప్రజా సమస్యలపై మాట్లాడే నాయకుల అరెస్టులు చేయడం మానుకోవాలని ప్రభుత్వానికి చెప్పడం జరిగింది.

# ఏసీబీకి దమ్కీ ఇచ్చిన పంచాయతీ సెక్రటరీ...

- రూ. 50 వేలు లంచం తీసుకుంటూ చిక్కినట్టే చిక్కి కారులో పరార్..
- ఏసీబీకి దమ్కీ ఇచ్చిన పంచాయతీ సెక్రటరీ.. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ చిక్కినట్టే చిక్కి కారులో పరార్



తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది ఏసీబీ. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది ఏసీబీ. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు.లేటెస్ట్ గా జులై 25న రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇమ్మల్ నర్వ పంచాయతీ కార్యదర్శి కె. సురేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కినట్టే చిక్కి తప్పించుకున్నాడు. ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన నోటీసుల విషయంలో రూ.లక్ష లంచం డిమాండ్ చేశాడు పంచాయతీ సెక్రటరీ సురేందర్. ఇందులో భాగంగా రూ. 50 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ తో శంషాబాద్ లోని ఓ హెూటల్ దగ్గర రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కాడు పంచాయతీ సెక్రటరీ సురేందర్ .అయితే ఏసీబీకి చిక్కినట్టే చిక్కిన సురేందర్ హెూటల్ నుంచి కారులో పరారయ్యాడు. కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు అతడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏసీబీ అన్ని శాఖలను జల్లెడ పడ్తున్నది. లంచగొండుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తున్నది. ఏడు నెలల్లో ఏకంగా 142 కేసులు నమోదు చేసింది. 145 మంది అవినీతి అధికారులను పట్టుకున్నది. కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ఫ్రీ హ్యాండ్? ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హెూదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్?ఫ్రీ నంబర్?ను, వాట్సాప్? నంబర్?ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు...

# షాద్‌నగర్‌లో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ



**షాద్‌నగర్, జూలై 26, 2025:** కార్గిల్ విజయ్ దివాస్‌ను పురస్కరించుకొని షాద్‌నగర్‌లో శనివారం దేశభక్తిని చాటిచెప్పే భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. 1999 కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన చారిత్రాత్మక విజయాన్ని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి ముఖ్య కూడలి వరకు క్యాండిల్లతో ర్యాలీని నిర్వహించారు. స్థానిక విద్యార్థులు, యువకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేశభక్తి నినాదాలతో షాద్‌నగర్ వీధులు మార్మోగాయి. 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం', 'కార్గిల్ అమరవీరులకు జోహార్లు' వంటి నినాదాలు చేస్తూ, జాతీయ పతాకాలను చేతబూని ముందుకు ర్యాలీలో సాగారు.యువతలో దేశభక్తిని, జాతీయ భావాన్ని పెంపొందించేందుకు దోహదపడిందన్నారు.మధ్య సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు చారి, సభ్యులు భూషణ్ పటేల్, మధుసూదన్ రెడ్డి, జిఎన్ గౌడ్, కృష్ణయ్య, బలరాం, నరసింహ చారి, ఎల్లికట్ట మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్, సైనిక్ డిఫెన్స్ అకాడమీ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్టు నేత శ్రీవిద్యకు రిమాండ్

- కంది డిస్ట్రిక్ట్ జైలుకు తరలింపు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి,జూలై 26:** మావోయిస్టు కదలికల వారి కుట్రలపై తెలంగాణ పోలీసులు మరింత దృష్టి సారిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మావోయిస్టుల ఏర్వే త విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు.మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక సభ్యుడు తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న సతీమణి నార్ల శ్రీవిద్యను పోలీసులు హఫీజ్‌పేట్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో గతంలో నమోదు అయిన కేసు నేపథ్యంలో ఆమెను అరెస్ట్ చేసినట్లు తెలిసింది. శ్రీవిద్యను రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరు పరిచిన పోలీసులు, ఆమెను రిమాండ్‌లోకి ఇవ్వాలని న్యాయమూర్తికి విన్నవించారు. వాదనలు శ్రద్ధగా విన్న న్యాయమూర్తి ఆమెకు రిమాండ్ విధించడంతో, పోలీసు బృందం శ్రీవిద్యను సంగారెడ్డి జిల్లా కంది డిస్ట్రిక్ట్ జైలుకు తరలించింది. అతీత సంబంధాలపై అనుమానాలు శ్రీవిద్యపై ఇప్పటికే పలు అనుమానాలు కొనసాగు తున్నాయి. గతంలో ఐపీఎస్ అధికారి ఉమేష్ చంద్ర హత్య కేసు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జరిగిన నక్సల్ దాడితో పరోక్ష సంబంధాలు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నా యి. ఆమె భర్త ఆశన్న ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో కీలకస్థాయిలో ఉన్న వ్యక్తిగా గుర్తించ బడుతున్నాడు. పలు రాష్ట్రాల్లో దాడులకు పాల్పడిన మావోయిస్టు కార్యక్రమాల్లో శ్రీవిద్య పాత్రపై గట్టి అనుమానాలు ఉన్నాయని పోలీసులు అంటున్నారు. ఇతర ప్రాంతాల్లో అన్వేషణ: ఈ అరెస్ట్‌తో మావోయిస్టుల కార్యాచరణలపై తెలంగాణ పోలీసు విభాగం మరింత గట్టిగా అడుగులు వేస్తోంది. శ్రీవిద్య ఇచ్చే సమాచారంతో మావోయిస్టు నెట్‌వర్క్‌ను బహిర్గతం చేసే దిశగా పోలీసులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరికొన్ని కీలక వ్యక్తుల అదుపులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# వైభవంగా సాగిన సంపూర్ణ గీతా పారాయణం








**జహీరాబాద్, జూలై 26:** గీతాచార్య, గీతా ప్రబోధకులు స్వర్గీయ ఎన్నం రామకృష్ణ సంస్మరణ యుక్త ద్వితీయ ఆరాధన మహెూత్సవం పట్టణంలోని పద్మశాలి భవన్ లో శనివారం నాడు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జహీరాబాద్, సదాశివపేట, వికారాబాద్, శంకర్పల్లి కి చెందిన గీతా భక్తులు సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. రెండు గంటల పాటు జరిగిన పారాయణం యావత్తు ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. అమ్రాది మల్లికార్జున్, సుధాకర్ రెడ్డి, గాండ్ల శ్రీనాథ్, సంగమణి, స్వరూప, శ్రీదేవి, మ్యాడం సుధా తదితరుల నేతృత్వంలో జరిగిన పారాయణం ఆహుతులను అలరించింది. అనంతరం భక్తులు ఆలపించిన కీర్తనలు సంగీత భరితంగా సాగాయి. ఈ క్రమంలో పలువురు భక్తులు స్వర్గీయ రామకృష్ణ గీతా ప్రచారం కోసం చేసిన సేవలను కొనియాడారు. నాలుగు దశబ్దాల నుండి భగవద్గీత శిక్షణ ఇచ్చేందుకు గాను తను స్వంతంగా వ్యయం చేస్తూ ప్రచారం నిర్వహించారాని కొనియాడారు. గీతా ప్రచారమే ధ్యేయంగా తన జీవితాన్ని అంకితం చేసి రామకృష్ణ అజరామజరంగా కీర్తి శిఖరాలను అందుకున్నారని కీర్తించారు. భౌతికంగా రామకృష్ణ లేకపోయినప్పటికి ఆయన అనుసరించిన మార్గంలో భక్తులు ముందుకు సాగాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ సభ్యులు రామ్ రతన్ సారడా, వెంకటేష్ ప్రభు, యెన్నం కుటుంబికులు రాధ, రమేష్, రఘు, రాజీవ్, హరీష్, సునీత, మధుమాలా, వినూత్న, సంజన, స్మృతి,పుండరికం, విట్టల్, పాండురంగం, ప్రభాకర్, స్వరూప, ప్రకాష్, గున్నాల దశరథ్, ఇందిరా, పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, కరదాస్ మనోహర్, దాసరి జ్యోతి, దాసరి పర్ణిక, బిజ్జ అరుంధతి, దర్షిత్, పార్థివ్ తదితరులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చే డాక్టర్ రవీందర్ రెడ్డి ఇండియన్ ఎకనామి పుస్తకావిష్కరణ.

- రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి రాసిన ఇండియన్ ఎకనామిక్స్ పుస్తకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






ఈరోజు హైదరాబాద్లో తాజ్ కృష్ణ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంషాబాద్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మొగిలిగిద్ద కు చెందిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి రాసిన ఇండియన్ ఎకనామి పుస్తకాన్ని ఆవిష్కరించారు .ఈ పుస్తకం డిగ్రీ కళాశాల స్థాయి విద్యార్థులకు మరియు సివిల్ సర్వీస్ గ్రూప్స్ చదివే విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుంది. మాజీ కేంద్రమంత్రి శ్రీ జైపాల్ రెడ్డి అవార్డుల ప్రధాన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు నిత్య విద్యార్థి అని ముఖ్యమంత్రి పేర్కొన్నాడు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ మసులుకోవాలని తెలిపాడు.గ్రంథకర్త మొగలిగిద్ద డాక్టర్ సామ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇది డిగ్రీ కళాశాల విద్యార్థులకు మరియు పోటీ పరీక్షల విద్యార్థులకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి కి వివరించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ రవీందర్ రెడ్డిని భుజం తట్టి అభినందించాడు. పుస్తకాలు చదవడం అత్యంత ముఖ్యమైన అలవాటుగా అధ్యాపకులకు విద్యార్థులకు నేటితరం అందరికీ ఉండాలి అని కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నాడు.ఈ కార్యక్రమంలో కేంద్ర పార్లమెంట్ సభ్యులు, ఇక్ఫాయ్ లా స్కూల్ మేనేజ్మెంట్, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిగ్రీ కళాశాల సంఘం కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు అధ్యాపకులు, అభినందించారు.

# ధైర్యసాహసాలు,పరాక్రమం,త్యాగం,వ్యూహాత్మక పట్టుదల,దౌత్య విజయానికి ప్రతీకయే కార్గిల్ యుద్ధం

**పాకిస్తాన్‌పై భారతదేశం సాధించిన చిరస్మరణీయ విజయమె కార్గిల్ విజయ్ దివస్**

**యుద్ధంలో అమరులైన భారత జవాన్ల ధైర్యసాహసాలను మరోసారి గుర్తు చేసుకుందాం.!**

**రేపటి తరానికి,నేటి యువత,విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.**

**సేకరణ,వ్యాసం రచన, సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్**

సరిహద్దుల్లోని వ్యూహాత్మక ప్రాంతాలను ఆక్రమించుకుని, పట్టుసాధించుకోవడమే లక్ష్యంగా పాకిస్తాన్ పన్నిన కుట్రను భారత సైన్యం పటాపంచలు చేసిన ఘటనకు సాక్ష్యమే కార్గిల్ యుద్ధం. 1999లో జరిగిన ఈ యుద్ధంలో పాకిస్తాన్‌కు చావు దెబ్బతగిలింది. ఉగ్రవాదుల వేషంలో భారత భూభాగంలోకి ప్రవేశించిన పాక్ సైనికులు..భారీ ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. అయితే పాక్ పాచికలను పారకుండా చేసిన ఇండియన్ ఆర్మీ..ఆపరేషన్ విజయ్ పేరుతో.. వారిని తరిమికొట్టింది. ఈ కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌ను మట్టికరిపించేందుకు భారత్ ఎలాంటి వ్యూహాలు అనుసరించింది. పాకిస్తాన్ దెబ్బను సమర్థవంతంగా ఎలా తిప్పికొట్టింది. భారత సైనికులు ప్రాణాలకు తెగించి.. చేసిన పోరాటానికి సంబంధించిన విషయాలను 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా తెలుసుకుందాం.దేశ విభజన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధాల్లో కార్గిల్ యుద్ధం చరిత్రలో నిలిచిపోయింది. ఇది జరిగి పాతికేళ్లు పూర్తయినా...ఇప్పటికీ ఆ యుద్ధంలో భారత సైనికులు చూపించిన తెగువ,పోరాటపటిమ, వారి వీరత్వం గురించి కథలు కథలుగా చెప్పుకుంటూనే ఉన్నాం. కార్గిల్ యుద్ధంలో భారత్ విజయానికి గుర్తుగా.. ఏటా జూలై 25వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాం. 1971 తర్వాత భారత్-పాక్ మధ్య జరిగిన భారీ సైనిక పోరాటం ఇదే. ఈ కార్గిల్ యుద్ధం.. దౌత్యపరంగా,అంతర్జాతీయంగా మన దేశానికి పెను సవాలును విసిరింది. పాక్ పన్నాగాలను పసిగట్టడంలో భారత ఇంటెలిజెన్స్ సంస్థలు మొదట్లో విఫలం అయినా.. యుద్ధ క్షేత్రంలో మాత్రం.. సైనికులు భారత్ సత్తా ఏంటో పాకిస్తాన్‌కు రుచి చూపించారు.

**కార్గిల్ యుద్ధంలో భారత్ ఎలాంటి వ్యూహాలు అనుసరించింది.. పాక్ దెబ్బను ఎలా తిప్పికొట్టింది?అసలేం జరిగింది?**

1999లో భారత్ సరిహద్దుల్లో కీలకంగా, వ్యూహాత్మకంగా ఉన్న సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని ఆక్రమించుకునేందుకు పాక్ భారీ కుట్రకు తెరలేపింది. లధఖ్‌లోని కార్గిల్ సెక్టార్‌లో పాకిస్తాన్ సైనికులు.. ముజాహిదీన్ వేషంలో అత్యంత ఎత్తైన కొండ ప్రాంతాల్లోకి చొరబడ్డారు. అక్కడ క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. స్థానికంగా ఉండే గొర్రెల కాపరులు.. పాకిస్తాన్ క్యాంపులను గుర్తించి.. ఆ సమాచారాన్ని భారత సైన్యానికి అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న కొంతమంది ఇండియన్ ఆర్మీ.. మొదట వారిని ఉగ్రవాదులు అని భావించాయి.కానీ ఆ తర్వాత...వారు ఉగ్రవాదుల వేషంలో ఉన్న పాకిస్తాన్ సైనికులు అని గుర్తించారు.1999 మేలో ప్రారంభమైన కార్గిల్ యుద్ధం..జూలై 25వ తేదీతో ముగిసింది.పాక్ సైన్యాన్ని గుర్తించేందుకు వెళ్లిన ఐదుగురు సైనికులను మొదట బలితీసుకున్నారు.ఆ తర్వాత ముఖ్యంగా ద్రాస్,కక్సర్,బటాలిక్, ముష్కో సెక్టార్లలోని వ్యూహాత్మక శిఖరాలను పాకిస్తాన్ ఆర్మీ ఆక్రమించింది.

**ఆపరేషన్ విజయ్ ప్రారంభించిన భారత్**


సరిహద్దుల్లో పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న భారత్.. పాక్ సైన్యాన్ని తరిమికొట్టేందుకు ఆపరేషన్ విజయ్ మొదలుపెట్టింది.భారీగా సైనికులు,ఆయుధాలు, మందుగుండు సామగ్రిని యుద్ధ ప్రాంతానికి తరలించింది. అయితే మొదట్లో భారత్‌కు భారీగా ఎదురుదెబ్బలు తగిలాయి.ఎందుకంటే పాకిస్తాన్ సైన్యం.. ఎత్తైన కొండలపైన ఉండగా.. భారత సైనికులు మాత్రం కింది నుంచి దాడి చేయడం వల్ల పట్టు సాధించలేకపోయారు.వీటికితోడు సియాచిన్ ప్రాంతంలో మంచు,చలి వంటి వాతావరణ పరిస్థితులను తట్టుకుని యుద్ధం చేయడం కష్టంగా మారింది.

**బోఫోర్స్‌ను రంగంలోకి దింపిన భారత్.!**

ఎత్తైన ప్రాంతం నుంచి పాక్ చేస్తున్న దాడులను నిలువరించేందుకు భారత సైన్యం బోఫోర్స్ హెూవిట్జర్లు (బోఫోర్స్ ఫిరంగులు) రంగంలోకి దింపింది.ఇవి ఎత్తైన ప్రాంతాల్లో ఉన్న శత్రువుల బంకర్లపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి.. భారీ నష్టాన్ని కలిగించాయి.

**కార్గిల్ యుద్ధం చేసింది మేమే..ఎట్టకేలకు పాతికేళ్లకు ఒప్పుకున్న పాక్.!**

రంగంలోకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుండటంతో భారత వాయుసేన రంగంలోకి దిగింది.ఆపరేషన్ సఫేద్ సాగర్ పేరుతో శత్రు స్థావరాలపై వైమానిక దాడులకు దిగింది.కార్గిల్ అంటే ఎత్తైన భూభాగం,ఇరుకైన లోయలు,పాకిస్తాన్ యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ దాడులు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు పెను సవాళ్లను విసిరాయి. దీంతో మొదట్లోనే ఇంజిన్ వైఫల్యం కారణంగా ఐఏఎఫ్ ఒక మిగ్-27 ఫైటర్ జెట్‌ను కోల్పోయింది. దాని పైలట్ నచికేతను పాకిస్తాన్ యుద్ధ ఖైదీగా బంధించింది. ఇక మరో మిగ్-21 యుద్ధ విమానాన్ని పాక్ దళాలు కూల్చివేయడంతో దాని పైలట్ అజయ్ అహూజా అమరుడయ్యాడు.



**యుద్ధంలో వ్యూహాలు మార్చిన ఐఏఎఫ్.!**

మొదట్లోనే ఎదురుదెబ్బలు తగలడంతో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వ్యూహాలను మార్చేసి యుద్ధాన్ని కొనసాగించింది. శత్రుదేశం క్షిపణులకు చిక్కకుండా ఉండేందుకు.. 32 వేల అడుగుల ఎత్తు నుంచి దాడులు చేయడం ప్రారంభించింది. మిరాజ్ 2000 వంటి అధునాతన ఫైటర్ జెట్లు లేజర్ గైడెడ్ బాంబులను ఉపయోగించి పాకిస్తాన్ సైనిక స్థావరాలను ధ్వంసం చేశాయి.దీంతో అప్పటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ కార్గిల్‌లో యుద్ధం లాంటి పరిస్థితిని ప్రకటించారు.చైనా 'వాటర్ బాంబ్'.. బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యామ్, భారత్‌కు ఎలాంటి ముప్పు పొంచి ఉంది?

**పట్టుబిగించిన భారత్**

పాకిస్తాన్ సైన్యం ఆక్రమించిన టోలోలింగ్ శిఖరాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని.. కార్గిల్ యుద్ధంలో ఇండియన్ ఆర్మీ తొలి విజయాన్ని దక్కించుకుంది.టోలోలింగ్ విక్టరీ.. భారత సైన్యానికి మాత్రమే కాకుండా.. యుద్ధంలో విజయం సాధించగలమని దేశ ప్రజలకు ధైర్యాన్నిచ్చింది.శ్రీనగర్-కార్గిల్-లేహ్‌లను అనుసంధానించే హైవేకు కీలకమైన పాయింట్‌గా టోలోలింగ్ శిఖరం ఉంటుంది.టైగర్ హిల్ సహా ఇతర శిఖరాలు ఇండియన్ ఆర్మీ స్వాధీనంటోలోలింగ్ విజయం తర్వాత రెట్టించిన ఉత్సాహంతో భారత సైన్యం టైగర్ హిల్, పాయింట్ 4875 (బాత్రా టాప్), పాయింట్ 5140 వంటి వ్యూహాత్మకంగా కీలకంగా ఉన్న శిఖరాలను తిరిగి స్వాధీనం చేసుకుంది.అందుకు భారత సైనికులు భీకర పోరాటం చేశారు.ఈ పోరాటంలోనే విక్రమ్ బాత్రా, మనోజ్ పాండే వంటి చాలామంది భారత సైనికులు ప్రాణాలు త్యాగం చేశారు.

**పాక్ రహస్యాలను గుర్తించిన భారత సైన్యం**

స్థానికంగా నివసించే ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించడంతోపాటు.. యుద్ధంలో పట్టుబడిన పాక్ చొరబాటుదారులను విచారణ చేసి.. భారత సైన్యం కీలక వివరాలను సేకరించింది. అదే యుద్ధంలో ఇండియన్ ఆర్మీకి బాగా ఉపయోగపడింది.అంతేకాకుండా పాకిస్తాన్ సైనికుల రేడియో కమ్యూనికేషన్‌లను ట్యాప్ చేసి.. వాటిని విశ్లేషించడం ద్వారా శత్రువుల కదలికలు, వారికి ఆయుధాలు ఇతర వస్తువులు సరఫరా అయ్యే మార్గాలను గుర్తించడం యుద్ధంలో భారత్ పైచేయి సాధించేందుకు దోహదపడ్డాయి. అదే సమయంలో పాక్ బలహీనతల గురించి కీలక సమాచారం అందింది.

**ఇంటెలిజెన్స్ లోపాలు సరిదిద్దుకోవడం**

భారత్, పాక్ సరిహద్దుల్లో ఇంతటి భారీ కుట్రకు తెరలేపినా.. దాన్ని ముందే పసిగట్టడంలో రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ ఘోరంగా విఫలం అయింది. పాక్ సైన్యం భారీ చొరబాటును ముందే గుర్తిస్తే.. ఇంతటి యుద్ధం జరిగేది కాదనే విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఈ సమస్యను భారత్ అధిగమించి.. యుద్ధంలో పోరాటం చేసింది. పాక్ సైన్యం చొరబాటు గురించి సమాచారం అందిన వెంటనే.. నిఘాను ఏర్పాటు చేసి.. ప్రతిస్పందించింది.

**పాక్‌పై అంతర్జాతీయ ఒత్తిడి తెచ్చిన భారత్**

ఒకవైపు సరిహద్దుల్లోకి చొరబడిన పాక్ సైన్యాన్ని తరిమికొడుతున్న భారత్.. మరోవైపు..అంతర్జాతీయంగా ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావడంలో సఫలం అయింది. కార్గిల్ యుద్ధం సమయంలో దౌత్యపరంగా కీలక చర్యలు తీసుకుంది. భారత్ దౌత్యంతో పాకిస్తాన్ చొరబాట్లను అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. సరిహద్దుల్లో సైన్యాన్ని బేషరతుగా వెనక్కి రప్పించాలని.. అప్పటి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీవ్రంగా ఒత్తిడి చేశారు. ఒకవైపు అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడితోపాటు.. భారత సైన్యం చేస్తున్న దాడులను తట్టుకోలేకపోయిన పాక్ సైన్యం.. వెనక్కి తిరిగి పారిపోయింది.

**యుద్ధం ముగింపు, విజయ్ దివస్.!**

భారత్ దెబ్బకు పాకిస్తాన్ సైన్యం పారిపోవడంతో 1999 జూలై 14వ తేదీన ఆపరేషన్ విజయ్ సక్సెస్ అయిందని ఇండియన్ ఆర్మీ అధికారికంగా ప్రకటించింది. ఇక చిట్టచివరి పాక్ సైనికుడిని భారత గడ్డపై నుంచి తరిమికొట్టిన తర్వాత.. జూలై 26వ తేదీన కార్గిల్ యుద్ధం ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు.దీంతో అప్పటి నుంచి ఏటా జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత జవాన్ల ధైర్యసాహసాలను కొనియాడుతున్నారు. కార్గిల్ యుద్ధం భారత సైన్యం అద్భుతమైన ధైర్యసాహసాలు,పరాక్రమం,త్యాగం, వ్యూహాత్మక పట్టుదల, దౌత్య విజయానికి ప్రతీకగా నిలిచింది..- **సేకరణ,వ్యాసం రచన, సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్,**



# జేఎన్టీయూసీ బంజారా విద్యార్థి సంఘం కమిటీ నియామకం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి జె.ఎన్.టి.యు.హెచ్ యూనివర్సిటీ ప్రాంగణములోని గోల్డెన్ జూబ్లీ బిల్డింగ్ వద్ద జరిగిన బంజారా విద్యార్థి సంఘం కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఛైర్మెన్ ధారావత్ నరేందర్ నాయక్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య రాజకుమార్ అధ్యక్షతన బంజారా విద్యార్థి సంఘం నూతన యూనివర్సిటీ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బంజారా విద్యార్థి సంఘం రాష్ట్ర ఛైర్మెన్ నరేందర్ నాయక్ మాట్లాడుతూ బంజారా విద్యార్థి సంఘం గత పదిహేనేళ్లు గా యూనివర్సిటీ లో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ గిరిజన విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని, గిరిజన విద్యార్థులు ఐకమత్యంగా ఉండి యూనివర్సిటీ లో గిరిజన విద్యార్థుల అభివృద్ధికి దోహద పడాలని తెలియ చేశారు. సేవాలాల్ వారసులుగా గిరిజన ఉత్సవాలను నిర్వహించే బాధ్యత ప్రతి బంజారా విద్యార్థి పై ఉందని తెలియజేశారు. విద్యార్థి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య రాజకుమార్ మాట్లాడుతూ గిరిజన ఆచారాలను గౌరవించాలని విద్యార్థులు విద్య ఉద్యోగంతో పాటు నాయకులుగా ఎదగాలని సూచించారు. బంజారా విద్యార్థులందరి సమక్షం లో యూనివర్సిటీ అధ్యక్షుడిగా మెకానికల్ ఇంజినీరింగ్ ఎం-టెక్ (ఐడీపీ) విద్యార్థి దేవావత్ శ్రీకాంత్ నాయక్,యూనివర్సిటీ కన్వీనర్ గా ధారావత్ సింహాద్రి నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా బోడ తిరుపతి,ప్రధాన కార్యదర్శి గా వి. సాయి కిరణ్, ఉపాధ్యక్షులు మహేష్, గౌతమ్,జగన్, విష్ణు, మోహిత్, అధికార ప్రతినిధిగా సుశాంత్, సంయుక్త కార్యదర్శులు గా ధర్మ తేజా, రఘు రామ్, కళ్యాణ్, నితిన్, శ్రీనివాస్, స్పోర్ట్స్, మీడియా కన్వీనర్లు గా నాయక్, నవీన్ సంఘటనా కార్యదర్శులు గా ఉదయ్ కిరణ్, దుర్గా ప్రసాద్, పవన్, రాహుల్, లోకేష్, ఎం.టెక్ ఇంచార్జి గా తరుణ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లకావత్ భాను ప్రకాష్ నాయక్,ధారావత్ వినోద్ నాయక్ , ఆకాష్ నాయక్, రాహుల్, శశి కుమార్,సురేష్, రాజేష్ గోపినాథ్, సంతోష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం చట్టం పరిధి దాటరాదు

**● గ్రామాల్లో వీడిసిలు శిక్షలు ఏ.. ఐపిసి సెక్షన్ల కింద వేధిస్తున్నారు.**

**● గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఉన్నాయా ఇంకా శిక్ష వేసే కమిటీలు ఉన్నాయా...?: జిల్లా జడ్జి, జిల్లా సిపి సాయి చైతన్య**



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం)** ఏరుగట్ల మండలంలోని తాలారాంపూర్ సొసైటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులు వచ్చిన జిల్లా జడ్జి శ్రీమతి జివిఎన్ భారతి జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం రాజ్యాంగం చట్టం ఉండగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆర్మూర్ డివిజన్ పరిధిలో గ్రామాల్లో వీడిసిల రాచరికం ఎక్కువ అవుతున్నాయని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ.. గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీల పేరట చట్టబద్ధంగా కాకుండా కమిటీలు ఏర్పాటుపై వి డి సి కమిటీ చెప్పింది వినకపోతే శిక్షలు వేయడం జరిమానాలు వీధించడం రాజ్యాంగం ఇచ్చిన చట్టాలను వీడిసిలు తమ చేతిలోకి తీసుకొని ఆరాచకానికి పాల్పడుతున్నాయని పద్ధతి మార్చుకోకపోతే చట్టపరంగా చర్యలు ఏ విధంగా ఉంటాయో చవిచూస్తారని హెచ్చరించారు. గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీలు కాకుండా ఇంకా ఏమైనా జరిమిన కమిటీలు శిక్ష కమిటీలు ఉన్నాయో అని జడ్జి జడ్జి కార్యక్రమానికి హాజరైన వారిని అడిగారు ఈ దేశంలో రాజ్యాంగం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ను ఇచ్చిందని దేశంలో ప్రతి ఒక్కరు సమానమేనని అటువంటి స్వచ్ఛ నిచ్చిన నో ఇచ్చిన రాజ్యాంగం చట్టం ముందర గ్రామ అభివృద్ధి కమిటీలు చట్టపరిచి దాటకుండా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలను పీడిస్తే తమ మాట వినకపోతే జరిమణులు శిక్షలు విధిస్తే కమిటీ సభ్యులు కటకటాల పాలవుతారని ఆమె అన్నారు తమకు లాలించడం పాలించడం తెలుసునని అతిగా చేస్తే సాక్షాధారం లభిస్తే నాలుగు గోడల మధ్య ఉంచడం కూడా తెలుసునని ఆమె అన్నారు గ్రామ అభివృద్ధి కమిటీలు ఆరాచకాలు రాజా రీకం పద్ధతులు మార్చుకోవాలని సూచించారు కార్యక్రమానికి హాజరైన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ తమ మాట్లాడిన మాటలను తమ ఇంటి వద్ద ఇంటి వద్ద మహిళలు విచారణ చేపట్టాలని ఆమె అన్నారు.జిల్లా సిపి సాయి చైతన్య మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కమిటీ పేరట చట్టాన్ని చేతిలోకి తీసుకొని చట్టాన్ని చేతులు తీసుకొని హిట్లర్ లాగా ప్రవర్తిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని వారికి కాకుండా వారి కుటుంబ సభ్యులలో పాస్పోర్టులు రాకుండా చర్యలు తీసుకుంటామని కొత్త చట్ట ప్రకారం ఆస్తులు కూడా జప్తు చేస్తామని సిపి హెచ్చరించారు రాష్ట్రంలో ఆరుగురు డివిజన్ అంటే పసుపు పంటతో మంచి పంటలు పండించే అభివృద్ధి చెందిన ప్రాంతమని ఇది ఇక్కడ మహిళలు చాలా కష్టపడతారని కానీ గ్రామ అభివృద్ధి కమిటీలు మాత్రం తామే శాసనం లాగా ప్రవర్తిస్తూ గ్రామంలో చిన్నచిన్న వ్యాపారాలకు చిన్నచిన్న వ్యాపారులు టెండర్లు వేస్తూ అక్రమలకు పాల్పడుతున్నారని విడిసి అంటే సేవా కార్యక్రమం చేయాలని కానీ వీడిసి ముసుగులో గ్రామలో భయభ్రాంతులను గురి చేయొద్దని ముఖ్యంగా ఆడవాళ్ళను గౌరవించాలని కులం మతం కాకుండా అందరూ సమానమేనని మహిళలను దేవాలయంలోకి అనుమతించకపోవడం శ్రీ రాములవారు ఏమైనా చెప్పాడా అని ప్రశ్నించారు దేశంలో రాజ్యాంగం కంటే గొప్పది ఏది లేదని రాజ్యాంగాన్ని లోబడి అందరు సమనంగా ఉండాలని, రాజ్యాంగం రాజ్యాంగం చట్టం పరిధి దాటి ఎక్కువ తక్కువ అని గ్రామల్లో తమ మాట వినాని వారిని ఇబ్బందికి గురి చేస్తే ఇబ్బందికి గురి చేస్తే తమ పని తాము చేసుకుంటామని ఇబ్బందికి గురి చేస్తే చట్టం తన పని తాను చేసుకోబోతుందని చట్టం తన పని తాను చేసుకోబోతుందని తాను చేసుకోబోతుందని అన్నారు గ్రామాలు అభివృద్ధి చెందా లంటే అందరూ కలిసికట్టుగా ఉండాలని అందరు సమానంగా ఉండాలని సిపి అన్నారు కార్యక్రమం ప్రారంభంలో ప్రజాసంఘాల నాయకులు ప్రజాసం ఘాల నాయకులు ప్రభాకర్ రెడ్డి వెంకట్ షేక్ హుస్సేన్ బంగారు సాయి పలువురు అడ్వకేట్లు ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర, మోటార్ వెహికల్ జిల్లా అధికారి వివేక్ రెడ్డిలు పలు విశాలమైన ప్రసంగించారు.

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని




సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి.ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷–లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యాలతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

### భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
### దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
### సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై26:** పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు– భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు– జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు– ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు–చేసినట్లు– తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు– ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు– ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే–జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# జూదంతో సర్వ నాశనం! ( ఆధ్యాత్మిక చింతన )



**తిరుమల,జూలై26:** చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. ఋగ్వేదంలో ఎన్నో సూక్తులు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప– ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మానసిక ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద. ఇలా చేస్తేనే మనిషి మనిషిగా మంచివాడుగా నిలబడతాడు.

# ఆగని జాత్యహంకార బీభత్సం

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జాతులు, తెగలు, కులాలు, మతాల మధ్య రానురాను వివక్ష, విద్వేషాలు పెచ్చుపెరిగిపోతున్నాయి. ఈ బీభత్సకాండకు గత శతాబ్ద కాలంలో ప్రపంచ వ్యాప్తంగా 6.20 కోట్ల మంది ప్రాణాలు కోల్పోయారని నివేదికలు చెబుతున్నాయి. ఈ విద్వేషం, జాత్యహంకారంపై వరల్డ్ వాల్యూ సర్వే పేరుతో మూడు దశాబ్దాలపాటు 80 దేశాల్లో అధ్యయనం నిర్వహించారు. ఈ దేశాల జాబితాలో అగ్రస్థానంలో జోర్డాన్ ఉండగా, రెండోస్థానంలో భారత్ ఉందని తేలింది. అయితే ఇటీవల ఆస్ట్రేలియాలో జాత్యహంకార సంఘటన సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఈనెల 19న మెల్‌బోర్న్‌లోని ఎసెండన్‌లో 29ఏళ్ల భారతీయ యువకుడు జన్‌ప్రీతిసింగ్ భార్యతో కలిసి ఓ డిన్నర్ పార్టీకి వెళ్లి ఇంటికి చేరుకున్నాక, కారు పార్కింగ్ చేస్తుండగా, నలుగురు దుండగులు దాడికి పాల్పడి, ఒంటిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. ఈ నెల రెండో తేదీన ఆస్ట్రేలియాలోనే భారతీయ విద్యార్థి నితిన్ గార్గ్ హత్య సంఘటన మరువక ముందే ఈదాడి జరగడంతో అక్కడి భారతీయులు ఆందోళన చెందుతున్నారు.నితిన్ హత్యను ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఖండించింది. మెల్‌బోర్న్‌లోని బొరోనియాలో ఓ హిందూ ఆలయంపై గుర్తు తెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాశారు. అదే ప్రాంతంలోని ఆసియన్లు నడిపే హోటళ్లపై కూడా ఇలాంటి విద్వేషపూరిత రాతలే రాసినట్టు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గత ఏడాది జూన్‌లో ఆస్ట్రేలియాలో సుమారు 30 మంది భారతీయులపై దాడులు జరిగాయి. వీటిలో ఎక్కువ శాతం జాతివివక్షకు సంబంధించినవే. జాత్యహంకారంలో అమెరికా కూడా ఏం తక్కువ కాదు. అమెరికాలో నల్లజాతి హక్కుల కోసం పోరాడి 1968లో ఒక జాత్యహంకారి తూటాలకు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ బలైన విషాద సంఘటన ప్రపంచాన్నే కుదిపివేసింది. ఆ హత్యకు సంబంధించిన సుమారు 2.4 లక్షల పేజీల సమాచారాన్ని అమెరికా ప్రభుత్వం ఇటీవల బహిరంగ పర్చడం ప్రశంసనీయమే అయినా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలనలో జాతి విద్వేషం మాసిపోలేదు.గూఢచర్యానికి పాల్పడుతున్నారని, అమెరికా దేశ మేధోసంపత్తిని కాజేసి చైనాకు అందజేస్తున్నారని నిరాధార ఆరోపణలతో వెయ్యిమందికి పైగా చైనా విద్యార్థుల వీసాలను ట్రంప్ రద్దు చేయడం తెలిసిందే. అలాగే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు ఇక నుంచి భారతీయులను నియమించుకోకూడదని, అమెరికన్లకే ప్రాధాన్యం ఇవ్వాలని హెచ్చరించడం జాత్యహంకారానికి ఒక ఉదాహరణ కాదా! అమెరికాలోని చాలా భారీ టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీయ ఉద్యోగులను నియమించుకుంటున్నారని, ఐర్లాండ్‌ను అడ్డంపెట్టుకుని తక్కువ లాభాలు చూపిస్తూ స్వేచ్ఛను అనుభవిస్తున్నాయని కూడా ట్రంప్ తన విద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారు. న్యూజెర్సీలోని ఎడిసన్ మేయర్




పదవికి పోటీ పడుతున్న భారత సంతతి అభ్యర్థులు జాతి విద్వేషాన్ని చవిచూశారు.ప్రచారం కోసం ఏర్పాటు చేసిన సైన్‌బోర్డులపై కొందరు దుండగులు స్వస్తిక్ గుర్తుతోపాటు నెవర్ ఇన్ ఎడిసన్ అంటూ విద్వేషపూరిత రాతలు రాశారు. ఇక మన భారతదేశం పరిస్థితి పరిశీలిస్తే జాత్యహంకారం, విద్వేష సంఘటనలకు కొదువ లేదు. దీనికి ఇప్పటికీ రావణ కాష్టంలా రగులుతున్న మణిపూర్ హింసాకాండే ఉదాహరణ. మైనారిటీ కుకీలకు, మెజార్టీ మెయితీలకు మధ్య గత రెండేళ్లుగా విద్వేషాలు భగ్గుమంటున్నా కేంద్రం చూసీచూడనట్టు వ్యవహరించడం శోచనీయం. దేశంలో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపై దౌర్జన్యాలు, అత్యాచారాలు జరగడం మామూలైపోయింది. జాతీయ దళిత ఉద్యమం, దళిత మానవ హక్కుల జాతీయ ప్రచార ఉద్యమం ఉమ్మడిగా నిర్వహించిన సర్వేలో 2009 2018 మధ్యకాలంలో దేశంలో దళితులపై అమానుష సంఘటనలు 6% పెరిగాయని వెల్లడైంది. 2019 ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో కుర్చీలో కూర్చుని వివాహ భోజనం చేసిన 21ఏళ్ల దళిత వ్యక్తిని అగ్రవర్ణస్థులు చితకబాదారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా లోని బూల్గరీ గ్రామంలో 20 ఏళ్ల దళిత మహిళను నలుగురు అగ్రవర్ణస్తులు సామూహిక అత్యాచారం చేసి చంపేశారు. 2020 లోనే దేశ రాజధాని ఢిల్లీలో తొమ్మిదేళ్ల దళిత బాలికపై హత్యాచారం చేసి కుటుంబానికి తెలియకుండానే దహనక్రియ జరిపించే దారుణం ఎవరూ మర్చిపోరు. 2009 18 లో దళితులపై అత్యాచారాల నిరోధ చట్టం కింద నమోదైన కేసుల్లో సగటున 88.5 శాతం కేసులు అపరిష్కృతంగానే ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇక అన్యమతాలవారిపై ఏదో ఒకసాకుతో దాడులు జరుగుతు ఒడడం పరిపాటి అయింది.జాతి వివక్ష, విద్వేషాల దేశాల జాబితా లో మనదేశం జోర్డాన్ తరువాత రెండోస్థానంలో ఉందని నివేది కలో తేలడంపై ఆశ్చర్యపోనవసరం లేదు. జోర్డాన్‌లో 51.4 శాతం మంది వేరే జాతి ప్రజల పొరుగున నివసించడానికి విముఖత వ్యక్తం చేయగా, భారత దేశంలో 43.5% మంది వేరే జాతివారిని తమ పొరుగువారిగా అంగీకరించడానికి ఇష్టపడడం లేదు. మన దేశంతో పోల్చుకుంటే ఈజిప్టు, సౌదీ అరేబియా, ఇరాన్, వియత్నాం, ఇండోనేసియా, దక్షిణ కొరియా దేశాల్లో 30 నుంచి 39.9% వరకే జాతి వివక్ష కనిపిస్తోందని వరల్డ్ వాల్యూ సర్వే వెల్లడించడం గమనార్హం.

# ఇంగ్లాండ్ 669 ఆలౌట్..



## భారత్‌పై 311 రన్స్ ఆధిక్యం!

ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ జట్టు భారీ స్కోరుతో చెలరేగింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారు జట్టు 669 పరుగులకు ఆలౌటైంది. నాలుగో రోజు శనివారం ఆటను 544/7తో ప్రారంభించిన ఇంగ్లాండ్... మిగతా మూడు వికెట్లతో మరో 125 పరుగులు జత చేసి ఆఖరికి 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరులో 77 పరుగులతో క్రీజులో ఉన్న కెప్టెన్ బెన్ స్టోక్స్ తన అద్భుత ఆటతీరుతో శతకం పూర్తి చేసి, 141 పరుగులు (198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) సాధించాడు. బ్రైడన్ కార్స్ 47 పరుగులతో (54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లియామ్ డాసన్ 26 పరుగులతో తోడిచ్చారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్‌గా - జో రూట్ 150 పరుగులు (248 బంతుల్లో 14 ఫోర్లు) చేస్తూ మెరిశాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ 84 (113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ 94 (100 బంతుల్లో 13 ఫోర్లు) పరుగులు చేశారు. వన్‌డౌన్ ప్లేయర్ ఓలీ పోప్ 71 (128 బంతుల్లో 7 ఫోర్లు) కూడా కీలకంగా నిలిచాడు. భారత బౌలింగ్ విభాగంలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు తీసినప్పటికీ, భారీ స్కోర్‌ను అడ్డుకోవలేకపోయాడు. బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో రెండు వికెట్లు, అనంతు కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు. ఇంతలో బెన్ స్టోక్స్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు (5/72) పడగొట్టి, సెంచరీ (141) చేసిన ఐదో ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. టెస్టు క్రికెట్‌లో 42 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించడంతో, అతని ఘనత మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. గతంలో ఈ ఘనతను డెన్నిస్ అట్కిన్సన్ (1955), గ్యారీ సోబర్స్ (1966), ముస్తాక్ మహమ్మద్ (1977), ఇమ్రాన్ ఖాన్ (1983) మాత్రమే నమోదు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్, బుమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు.ఇంగ్లండ్ ఆధిక్యం ఇప్పటికే 186 పరుగులు చేరింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు సన్నగిల్లాయి. డ్రా చేసుకోవడం మినహా భారత జట్టు ముందు మరో ఆప్షన్ లేదు.225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఓవర్‌నైట్ బ్యాటర్లు ఓలీ పోప్, జోరూట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ.. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఓలీ పోప్ 93 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. జోరూట్ 99 బంతుల్లో అర్ధశతకాన్ని సాధించాడు. ఈ జోడీని విడదీసేందుకు శుభ్‌మన్ గిల్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దాంతో ఇంగ్లండ్ 332/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్ ఆరంభంలో వాషింగ్టన్ సుందర్‌కు బంతిని అందించిన శుభ్‌మన్ గిల్..ఆశించిన ఫలితాన్ని అందించాడు. ఓలీ పోప్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన సుందర్.. నాలుగో వికెట్‌కు నమోదైన 144 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను స్టంపౌట్ చేశాడు. అప్పటికే 80 ఓవర్లు పూర్తవ్వడంతో భారత్ కొత్త బంతిని తీసుకుంది. బెన్ స్టోక్స్‌తో జత కలిసిన జోరూట్.. తన జోరును కొనసాగించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ పరుగుల మోత మోగించాడు. అన్షుల్ కంబోజ్ వేసిన 96వ ఓవర్ తొలి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ 178 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు స్టోక్స్ కూడా అతనికి అండగా నిలవడంతో ఇంగ్లండ్ 433/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇంగ్లండ్ తన దూకుడు కొనసాగించింది. స్టోక్స్ 97 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి క్రాంప్స్ రావడంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వెనుదిరిగాడు. క్రీజులోకి జెమీ స్మిత్ రాగా.. జోరూట్ 246 బంతుల్లో 150 పరుగుల మార్క్ అందుకున్నాడు. జోరూట్‌ను జడేజా స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చగా.. స్మిత్‌ను బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. దాంతో స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్ చేయగా.. లియామ్ డాసన్‌తో కలిసి స్టోక్స్ ఆచితూచి ఆడాడు. మరో వికెట్ పడకుండా మూడో రోజు ఆటను ముగించాడు.

# జో రూట్ సరికొత్త చరిత్ర



జో రూట్ శుక్రవారం నాల్గో టెస్ట్ మూడవ రోజున, భారత్‌పై 150 పరుగులు సాధించాడు. దీంతో కొత్త చరిత్ర సృష్టించాడు. రూట్ ఈ సమయంలో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో, అతను భారతదేశానికి వ్యతిరేకంగా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. రూట్ ఇంకా టెస్ట్ క్రికెట్‌లో మరిన్ని రికార్డులను బద్దలు కొడతాడు. కానీ భారత దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఒక రికార్డును కలిగి ఉన్నాడు, రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేడు.రూట్ టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ కంటే చాలా ముందుకు వెళ్ళాడు. కానీ అతను కెప్టెన్సీలో కోహ్లీ కంటే చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచాడు. అదే సమయంలో, కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ, రూట్ కంటే ముందున్నాడు. రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేని ఒకే ఒక్క రికార్డు ఇదే. ఎందుకంటే రూట్ ఇప్పుడు ఇంగ్లాండ్ కెప్టెన్సీని వదిలేశాడు. అదే సమయంలో కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు.కోహ్లీ 68 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు, ఇందులో టీమ్ ఇండియా 40 సార్లు విజయం సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే అతను ఓడిపోయాడు, అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ సమయంలో కోహ్లీ విజయ శాతం దాదాపు 59గా ఉంది.కెప్టెన్‌గా కోహ్లీ బ్యాటింగ్‌లో కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. కోహ్లీ కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్‌లలో దాదాపు 55 సగటుతో 5864 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 20 సెంచరీలు , 7 డబుల్ సెంచరీలు సాధించాడు.రూట్ 64 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సమయంలో అతను కెప్టెన్‌గా 27 మ్యాచ్‌లు గెలిచాడు. అతను 26 మ్యాచ్‌లలో ఓడిపోయాడు. అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రూట్ కెప్టెన్‌గా దాదాపు 43 శాతం విజయాలను సాధించాడు.కెప్టెన్‌గా రూట్ దాదాపు 47 సగటుతో 5295 పరుగులు చేశాడు. అతను 26 అర్ధ సెంచరీలు, 14 సెంచరీలు సాధించాడు. రూట్ కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ కంటే వెనుకబడి ఉన్నాడు.మాజీ కెప్టెన్ జో రూట్ మాస్టర్ క్లాస్ మూడో రోజు హైలైట్, అతను అవుట్ అయ్యే ముందు అద్భుతమైన 150 ఎ ం ు గ ు ల ు చేశాడు.రూట్ ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను భారత స్కోరును దాటడానికి దో వా ద వ డ్డా ంు ు, అంతేకాకుండా అతను అనేక దీర్ఘకాల రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. అతను 12,000 టెస్ట్ పరుగులు సాధించిన అత్యంత వేగవంతమైన ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ అయ్యాడు, టెస్ట్‌లలో అత్యధికంగా 150ం స్కోర్‌లకు అలిస్టర్ కుక్ రికార్డును కూడా అధిగమించాడు.ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న %×చీణ జం జుచీ+% 4వ టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది., ఎందుకంటే భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆధిక్యంలో ఉండగా, ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 544/7 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులతో అజేయంగా, లియామ్ డాసన్ 21 పరుగులతో అజేయంగా ఉన్నారు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 186 పరుగుల ఆధిక్యంలో ఉంది.2021 తర్వాత తొలిసారిగా, భారతదేశం ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడానికి అనుమతించింది. భారత పేస్ విభాగం ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది. జస్ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు, అరంగేట్రం చేసిన అన్షుల్ ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ అలసిపోయినట్లు కనిపించి ఒక వికెట్‌తో తన వంతు పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ స్పిన్ ద్వయం చెరో రెండు వికెట్లు పడగొట్టింది.

# ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ వచ్చేసింది

**• సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం**




ఆసియాలోని క్రికెట్ టీమ్స్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే ఆసియా కప్ 2025 తేదీలు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ టోర్నీని సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 28తో ముగించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆటగాళ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నారు. అయితే ఈ సారి ఆసియా కప్ నిర్వహణ బాధ్యత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)దే అయినప్పటికీ తటస్థ వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ దేశంలో రాజకీయంగా, వీసాల పరంగా కొన్ని ఆంక్షలున్న నేపథ్యంలో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆసియా కప్ టోర్నీలో మొత్తం 8 దేశాల జట్లు పాల్గొంటాయి. వాటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఓమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఇందులోని మ్యాచ్‌లన్నీ టీ-20 ఫార్మాట్‌లో జరుగుతాయి. భారత్‌కు చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఒకే గ్రూప్‌లో ఉంటే లీగ్ దశలో ఒక మ్యాచ్.. సూపర్-4లో మరోసారి ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఇరు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు.

## 42 ఏళ్ల తర్వాత మాంచెస్టర్‌లో

# టీమిండియా చెత్త రికార్డ్



క్రికెట్‌లో రికార్డులు సృష్టించడం, తిరగరాయడం సహజం. అయితే కొన్ని రికార్డులు మాత్రం ఏ జట్టు కూడా కోరుకోదు. ప్రస్తుతం మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత్ అలాంటి ఓ అనవసరమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ టెస్టులో భారత ఓపెనర్లు సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్ ఇద్దరూ సున్నా పరుగులకే ఔట్ అయ్యి, 42 సంవత్సరాల క్రితం నమోదైన ఓ చెత్త రికార్డును సమం చేశారు.భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్లిద్దరూ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటవడం ఇది రెండోసారి మాత్రమే. చివరిసారిగా 1983లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో సునీల్ గవాస్కర్, కృత్తి వెంకట్రాఘవన్ సున్నా పరుగులకే వెనుదిరిగారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ టెస్టు మ్యాచ్‌లోనూ ఇలాంటి దుస్థితి భారత్‌కు ఎదురు కాలేదు. కానీ, మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో యువ ఓపెనర్లు సాయి సుదర్శన్ (0), యశస్వి జైస్వాల్ (0) ఇద్దరూ ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కేవలం రెండు బంతుల్లోనే వీరిద్దరిని ఔట్ చేయడం ఈ అరుదైన, అనవసరమైన రికార్డు నమోదైంది.ఆశ్చర్యకరంగా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ 61 పరుగులు, యశస్వి జైస్వాల్ 58 పరుగులు చేసి భారత జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తిగా తడబడ్డారు. మొదటి ఓవర్ చివరి బంతికి జైస్వాల్, ఆ తర్వాతి ఓవర్ మొదటి బంతికి సుదర్శన్ ఔటవడంతో భారత శిబిరంలో ఆందోళన నెలకొంది. చారిత్రాత్మక ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో భారత్‌కు టెస్టుల్లో రికార్డు అంత బాగాలేదు. ఇక్కడ ఇప్పటివరకు భారత్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఐదు మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఈ నేపథ్యం, కీలకమైన సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉండటం, రెండో ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోవడం భారత జట్టుపై మరింత ఒత్తిడిని పెంచింది.ప్రస్తుతం సిరీస్‌లో వెనుకబడిన భారత్, ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో ఉంది. అయితే, ఓపెనర్ల ఘోర వైఫల్యం జట్టుకు ఆశించిన ఆరంభాన్ని ఇవ్వలేకపోయింది. మిగిలిన బ్యాట్స్‌మెన్‌లు ఎలా రాణిస్తారో, భారత్ ఈ ఒత్తిడిని తట్టుకుని నిలబడుతుందో లేదో చూడాలి. ఈ అనవసర రికార్డు భారత్ టెస్టు చరిత్రలో ఒక మరపురాని క్షణంగా నిలిచిపోతుంది.

# 37 బంతుల్లో సెంచరీ..

## టిమ్ డేవిడ్ సునామీ

ఆస్ట్రేలియా, విండీస్ మధ్య జరుగుతున్న %ు%20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో అద్భుతవిజయం సాధించింది ఆసీస్. టిమ డేవిడ్ రికార్డుస్థాయిలో కొట్టిన సెంచరీ ఇన్నింగ్స్‌కే హైలైట్. 37 బంతుల్లోనే సెంచరీ చేసిన సెయింట్ కిట్స్‌లో మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. కేవలం 37 బంతుల్లోనే 11 సిక్సర్లు బాది తన తొలి టీ20 సెంచరీని నమోదు చేశాడు డేవిడ్. వెస్టిండీస్ 4 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసినప్పటికీ ఆస్ట్రేలియా ఇంకా 23 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యాన్ని సంపాదించింది.పవర్‌ప్లేలో మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత ఒత్తిడిలో ఉన్న ఆసిస్‌కు టిమ్ డేవిడ్ అండగా నిలబడ్డాడు. 5వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సునామీ సృష్టించ్నా. డేవిడ్ -ఓవెన్ (16 బంతుల్లో 36 పరుగులు) ఐదో వికెట్‌కు 128 పరుగులు జోడించి 17వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని చేరుకుంది. డేవిడ్ సెంచరీ విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని కమ్మేసింది. క్రిస్ గేల్ తర్వాత మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన రెండో ఆటగాడు అయ్యాడు. జోష్ ఇంగ్లిస్ (43 బంతులు) ఆస్ట్రేలియా తరపున గతంలో చేసిన వేగవంతమైన %ు%20 సెంచరీని ఆరు బంతుల తేడాతో బద్దలు కొట్టాడు డేవిడ్. రొమారియో షెపర్డ్ (2-39) బౌలింగ్‌లో బంతిని ఫైన్ లెగ్ వద్ద ఫ్లిక్‌చేసి తొలి సెంచరీ చేశాడు. డేవిడ్ స్పిన్నర్ గుడాకేష్ మోతీ వేసిన ఓ ఓవర్‌లో 28 పరుగులు రాబట్టాడు. అందులో నాలుగు సిక్స్‌లు కొట్టాడు. అక్కడి నుంచి పూనకం వచ్చినట్టు ఆడాడు. అకేల్ జెరోమ్ హొసేన్‌ను మిడ్‌వికెట్‌పై కొట్టిన భారీ సిక్స్ ఇన్నింగ్స్‌కే హైలైట్. ముందు బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు కెప్టెన్ హోప్ కూడా ఈ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. కానీ డేవిడ్ సెంచరీతో అది పక్కకుపోయింది.57 బంతుల్లో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లను ఆస్ట్రేలియా కలిగి ఉంది - షేన్ వాట్సన్, గ్లెన్ మాక్స్‌వెల్, డేవిడ్ వార్నర్, జోష్ ఇంగ్లిస్, బెత్ మూనీ ఈ ఘనత సాధించారు. ఈ సిరీస్‌లో హోప్, బ్రాండన్ కింగ్ వరుసగా రెండో అర్ధ



సెంచరీలు నమోదు చేశారు. విండీస్ కెప్టెన్ 26 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. 19వ ఓవర్‌లో బెన్ డ్వార్షుయిస్ బౌలింగ్‌లో హోప్ సింగిల్ తీసి తొలి %ు%20 అంతర్జాతీయ సెంచరీని పూర్తి చేశాడు. కానీ నాథన్ ఎల్లిస్ (1-37) తన చివరి రెండు ఓవర్లలో 16 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అంతే కాకుండా రోవ్‌మన్ పావెల్ వికెట్‌ను కూడా తీసుకున్నాడు. దీంతో వెస్టిండీస్‌ను ఆస్ట్రేలియా ఆఖరి ఓవర్లలలో కట్టడి చేయగిగలిగింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టులో మాక్స్వెల్ వరుసగా రెండో మ్యాచ్ కు ఓపెనర్ గా వచ్చాడు. తొలి ఓవర్‌లోనే అరంగేట్ర ఆటగాడు జెడియా బ్లేడ్స్ వేసిన బౌలింగ్‌లో 16 పరుగులు రాబట్టారు. మొదట్లో బాగానే ఆడిన తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లయతప్పింది. దీంతో వారు పీకల్లోతు కష్టాల్లో పడ్డారు.

ఆదివారం, 27 జూలై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ప్రతిరోజు ఉదయం 2 గంటలు అందుబాటులో, తర్వాత జాడ కనిపించని ఎమ్మెల్యే కృష్ణారావు...

● అసెంబ్లీ ఎన్నికల ముందు నాతో సహా నా అసిస్టెంట్ ఫోన్లను కూడా బిఆర్ఎస్ పార్టీ ఫోన్ టాపింగ్ చేసింది... ● ఎమ్మెల్యే కృష్ణారావు కనుసన్నల్లోనే అనుచరుల చెరువుల ఆక్రమణ... ● టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలో 90 శాతం అభివృద్ధి చేశానని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు పనులే కావటం లేదంటూ డ్రామాలాడుతున్నాడనీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసిందనీ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నాతో సహా నా అసిస్టెంట్ నెంబర్ మా పార్టీ నాయకుల నెంబర్లు సైతం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందని ఆరోపించారు. శనివారం మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పండి రమేష్ మాట్లాడారు. కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు ఉదయం రెండు గంటలు తప్ప ప్రజలకు ఏ సమయంలోనూ అందుబాటులో ఉండడని ఎద్దేవా చేశారు. హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆ భూముల పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టిం దన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందనీ చెప్పారు. కూకట్పల్లిలో ఎమ్మెల్యే కనుసన్నల్లోనే చెరువులు కుంటలు ఆక్రమించి అమ్ముకొని ఆయన అనుచరులు సొమ్ము చేసుకున్నారనీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగడంలేదని హౌసింగ్ బోర్డ్ భూములను అమ్ముకుంటున్నారని కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై బండి రమేష్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తోందని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతో%శీ%దన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా 200 కోట్ల మంది మహిళామణులు ప్రయాణం చేశారన్నారు. రూ 500 కే గ్యాస్ 25 యూనిట్ల వరకు ఉచిత కరెంటు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళా సాధికారత దిశగా ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతు క్షేమంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం 23 వేల కోట్ల రుణమాఫీ చేసిందని రైతు భరోసా కింద 9000 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించింది అన్నారు. ఇక కుకట్పల్లి నియోజకవర్గం విషయానికి వస్తే ఎమ్మెల్యే కృష్ణారావు సాంకేతికంగా గెలిచినా నైతికంగా ఓడిపోయాడని, అతని గెలుపును తాను అంగీకరించడం లేదని రమేష్ పేర్కొన్నారు. కృష్ణారావు ఎమ్మెల్యేగా గత 11 ఏళ్లుగా నియోజకవర్గానికి ఏం చేశాడంటూ రమేష్ ప్రశ్నించారు. ప్రత్యర్థి వర్గాల ఫోన్లు ట్యాప్ చేయించడం అధికారులను బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం, బెదిరించడం తప్ప అతను నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాప్ అయిన వారి పేర్లను ఆయన మీడియాకు వెల్లడించారు. రోజుకు రెండు గంటలు మించి ప్రజలకు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే ప్రభుత్వంపై తరచూ పనికిరాని, పసలేని విమర్శలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అసలు హౌసింగ్ బోర్డ్ ను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం పలు రక్షణ చర్యలు తీసుకుంటుంది అన్నారు. బిఆర్ఎస్ హయంలోనే హౌసింగ్ బోర్డ్ స్థలాలను ప్రభుత్వ స్థలాలను చెరువులు కుంటలు ఆక్రమించి నాయకులు కార్యకర్తలు దోచుకుతిన్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రోడ్లు కబ్జా చేసి డబ్బాలు వేయించి వారి నుంచి డబ్బులు వసూలు చేసేది నీ అనుచరులే అని విమర్శించారు. చెరువుల సుందరీకరణ పేరుతో బిఆర్ఎస్ నాయకులు దోచుకోవడానికి దారి చూపారన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జా అయితే వాటిని రక్షించేందుకు హైడ్రా తీసుకువస్తే దానిమీద విష%శీ% చిమ్ముతున్నారని పేర్కొన్నారు. డబల్ బెడ్రూంలో కోసం 31 వేలు అప్లికేషన్లు వస్తే 900 మందికి మాత్రమే ఇచ్చారని కైతలాపూర్ లో నిర్మించిన ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా అలాగే ఉన్నాయన్నారు. గత 15 ఏళ్లలో పేదలకు ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేదని తమ ప్రభుత్వం 28,000 మందికి త్వరలో రేషన్ కార్డు ఇవ్వడం ఉన్నట్లు ప్రకటించారు. దేశంలోనే మొట్టమొదటిగా రేవంత్ రెడ్డి ఆయంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన నెలలోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ 10 కోట్లు కేటాయించడంతోపాటు మరెన్నో నిధులను మున్సిపాలిటీకి జిహెచ్ఎంసికి ఇవ్వడం జరిగిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధి ఏం జరగలేదని హౌసింగ్ బోర్డ్ లో ఇంకా ఎల్ఐజీ ఇళ్లు రిజిస్టర్ కాలేదని ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, అయితే అభివృద్ధి 90 శాతం పూర్తి అయిందని 26 కులాలను బీసీల్లో కలుపుతామని ఎన్నికల ముందు పెద్ద డ్రామా ఆడాడనీ రమేష్ విమర్శించారు. మూసాపేట వై జంక్షన్, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూకట్పల్లిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు హౌసింగ్ బోర్డ్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎస్సీ వర్గీకరణకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సమావేశంలో ఏ, బి బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి తూము వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# కూకట్పల్లి లులు మాల్లో కార్గిల్ విజయోత్సవ వేడుకలు...

● త్రివిధ దళాల విశ్రాంత అధికారులకు ఘన సన్మానం...







**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లిలోని లులు మాల్ లో కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు త్రివిధ దళాల విశ్రాంత అధికారులను లులు మాల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. దీనిలో తెలంగాణ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కర్నల్ పి. రమేష్ కుమార్ సైతం పాల్గొన్నారు. రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్ మాట్లాడుతూ భారత సైన్య చరిత్రలో కార్గిల్ యుద్ధం సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప అధ్యాయం అన్నారు. ఇండియన్ ఆర్మీ ధైర్య సాహసాలకు, సైనికుల అసమాన శక్తి పోరాటాలకు ఈ యుద్ధం ప్రతీక అని పేర్కొన్నారు. అత్యంత సంక్లిష్టమైన మంచుతో నిండిన పర్వత ప్రాంతాల్లోనూ గొప్పగా పోరాడిన మన సైనికుల శక్తి సామర్థ్యాలు గొప్పవని కీర్తించారు. కార్గిల్ యుద్ధంలో 80 రోజులకు పైగా పోరాడి మన దేశానికి చిరస్మరణీయ విజయాన్ని అందించారన్నారు. ఆర్మీ అధికారులు మాట్లాడుతూ తాము పాల్గొన్న యుద్ధ అనుభవాలని పంచుకున్నారు. తర్వాత ఈ యుద్ధంలో అమరులైన సైనికులను జ్ఞాపకం చేసుకుని నివాళి అర్పించారు. తర్వాత లులు మాల్ యాజమాన్యం విశ్రాంత అధికారులను సన్మానించారు. **లక్కీ డ్రా విజేతల ప్రకటన...** అనంతరం ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ లో భాగంగా నిర్వహించిన లులు గ్రాండ్ షాపింగ్ కార్నివల్-2025 లక్కీ డ్రా కూపన్లను తీసి విజేతలను ప్రకటించారు. జాయ్, తబ్రిస్ (దుబాయ్ ట్రిప్ వెళ్లే అవకాశం)అనురాధ, సంజీవ్ రెడ్డి (జావా బైకులు)అశోక్ రెడ్డి, మహమ్మద్ నసీరుద్దీన్ (టీవీఎస్ స్కూటీలు) నందిని, నిఖిలేష్, నాగార్జున, కిరణ్ కుమార్, అనూష, శాంతిలక్ష్మి, కేవీఎస్ ప్రవీణ్, షేక్ సాజీద్ (గోల్డ్ కాయిన్స్) అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ విశ్రాంత అధికారులు కర్నల్ శ్రీనగేష్, కెప్టెన్ చంద్రశేఖర్, వింగ్ కమాండర్ రాధాకృష్ణ, కమాండర్ అశోక్ కుమార్, లులు మాల్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, జీఎం విమేష్, మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్, ఫైనాన్స్ మేనేజర్ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు చట్టసభలలో 44%శాతం రిజర్వేషన్లకు

## కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చి, గతంలో జరిగిన పొరపాటును సరిదిద్దుకోండి - రాహుల్ గాంధీకి పోతుల నాగరాజు విజ్ఞప్తి

**కడప జూలై 26 :-**దేశంలో 56%శాతం ఉన్న బిసి లకు ఏ రాజకీయ పార్టీ కూడా ఇంతవరకు ఎలాంటి న్యాయం చేయడం లేదు. ఇది వాస్తవం ఇందులో కాంగ్రెస్ పార్టీది ప్రధాన పాత్ర ఉందనేది దేశ ప్రజలకు, బిసి లకు కూడా తెలుసు. కానీ రాహుల్ గాంధీ గత కొన్ని రోజులుగా సామాజిక న్యాయం గురించి, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల కోసం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఆ దిశగానే ఆయన అడుగులు కూడా పడుతున్నాయి. ఇలాంటి తరుణంలో ఢిల్లీలో జరిగిన "భాగిదారీ న్యాయ సమ్మేళనం" లో బలహీన వర్గాల కు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఎలా ముందుకు తీసుకొని వెళ్ళాలి అనే అంశం మీద దేశ వ్యాప్తంగా చర్చ కు అవకాశం ఇచ్చారు. ఇప్పటి వరకు బలహీన వర్గాలను ఓటు బ్యాంక్ గానే వాడుకొని వారికీ చాలా నష్టం కలిగించారు అనేది తెలుస్తుంది. అందుకే జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, దేశంలో బిసి రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించి, విద్య, ఉద్యోగాలలోను, చట్టసభ లలోను, స్థానిక సంస్థలలోను, ప్రయివేట్, కార్పొరేట్ రంగాలలోను 44% శాతం రిజర్వేషన్ల ను దేశ వ్యాప్తంగా BCలకు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు రావాలని, ఆ దిశగా రాహుల్ గాంధీ ఇండియా కూటమి ద్వారా పార్లమెంట్ లో అధికార పార్టీ మీద ఒత్తిడి తీసుకొని రావాలని బిసి లకు చట్టసభ లలో రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ లో చట్టం తీసుకొని రావడానికి కృషి చేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు రాహుల్ గాంధీ కి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ లో మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీల అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దళిత, బహుజన, పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న దళిత నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని, మంద కృష్ణ మాదిగని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మంద కృష్ణ దశాబ్దాలుగా దళితుల వర్గీకరణ, హక్కుల కోసం చేపట్టిన ఉద్యమాలు తెలుగు రాష్ట్రాల్లో చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రపతి చేతులు మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకోవడం చాలా గర్వకా రణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఖైదీలు సత్ప్రవర్తనతో జీవించాలి

**పత్తికొండ జూలై 26:-** జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలు బయటికి వెళ్లి సత్ప్రవర్తనతో జీవితం గడపాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి జోష్ణ దేవి తెలిపారు. శనివారం పత్తికొండ సబ్ జైలును ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు ఎన్ని రోజులుగా శిక్ష అనుభవిస్తున్నారు, న్యాయవాదిని ఏర్పాటు చేసుకున్నారా, లేదా తదితర విషయాలు జైల్లో వారికి అందుతున్న సదుపాయాలు, సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసి వారి కేసులు పరిష్కరించుకునేందుకు న్యాయ సేవాధికార సంస్థ సాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ నగేష్, లోక్ అదాలత్ క్లర్క్ రాఘవేంద్ర, సబ్ జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656